18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 03 ఏప్రిల్ 2025 | పేజీలు 15

## స్వామి సహకారం.. రెవెన్యూ సక్సెస్!

**రెండు నెలలు గడవకనే రెవెన్యూ కలెక్షన్‌లో కమిషనర్ మార్క్**

**ఈ యేడాదికి నగర ప్రజల నుండి రూ. 42 కోట్ల పన్ను వసూళ్లు**

**ప్రతిభ కనబరిచిన సిబ్బందికి**



**ప్రత్యేక అభినందనలు**

**అనంతపురం,మేజర్ న్యూస్ :** మృదు స్వభావి, అంద రినీ కలుపుకొని పోవాలనుకునే తత్వం. పనిచేసిన చోట తన శక్తికి మించిన అభివృద్ధి తో తనకంటూ ఒక మార్కు వేసుకుంటాడు. అనంత నగరపాలకలో పాల నాపరమైన పూర్తిస్థాయి అభివృద్ధిపై పట్టు సాధించేం దుకు తొలి అడుగులు చేస్తున్నట్లు కనిపిస్తుంది. నగర పాలక సంస్థకు కమిషనర్ గా వచ్చి రెండు నెలలు గడవకముందే అనంత నగరపాలకలో రెవెన్యూ కలెక్షన్లపై దృష్టి సారించాడు. 2024- 25 సంవత్స రానికి సంబంధించి ఈ ఏడాది రూ. 68 కోట్ల పన్ను వసూళ్లకు గాను రూ. 42 కోట్లు వసూళ్లు చేయించి ప్రభుత్వం చేత శభాష్ స్వామి అని అనిపించు కున్నాడు మన నగరపాలక కమిషనర్. ఈ విజయం మొత్తం తనది కాదని

03




## 18 ఏళ్లుగా.. అతుక్కు పోయిన జితేంద్రుడు!



**పేరుకే చిరుద్యోగి కార్యాలయంలో ఆయనే డిక్టేటర్**

**ఆ..యా.. సపర్యలతో ఉన్నతాధికారులైనా మాట వినాల్సిందే**

**ప్రభుత్వ బదిలీ నిబంధనలకు నిలువునా పాతర**

**ఇది విద్యుత్ శాఖ ఎస్ ఈ కార్యాలయంలో ఓ ఫెవికాల్ వీరుని బాగోతం**

అనంతపురం జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ కార్యాలయంలో ప్రభుత్వ ఫెవికాల్ అవినీతివీరుల చిట్టా ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తోంది. విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 18 ఏళ్ల నుంచి జితేంద్రుడు ఇక్కడే తిష్ట వేశాడు. ప్రభుత్వ బదిలీ నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేసి ఆ శాఖలో ఎక్కడికి కదలకుండా అతుక్కుపోయాడట.

**అనంతపురం, మేజర్ న్యూస్:**

విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో అవినీతి ఉన్నతాధికారుల అడుగులకు మడుగులు ఒత్తుతు పలువురు కిందిస్థాయి ఉద్యోగులను సైతం నానా ఇబ్బందులు పెడుతున్నాడని తెలిసింది. ఈయన ఆ కార్యాలయంలో పేరుకే చిరు ఉద్యోగి అయిన అక్కడ అంతా ఆయనే డిక్టేటర్ అని తెలిసింది. ప్రభుత్వ ఉన్నతాధికారులైన సరే ఈయన అందించే ఆ రకమైన సపర్యలు చూసి మాట వినాల్సిందే అన్నట్లుగా అక్కడి పరిస్థితి మారిందని తెలిసింది. ఇది ఒక్కటే కాదు ఆర్థిక వ్యవహారాలలోనూ ఇతని ప్రమేయం లేనిదే ఎలాంటి ఫైలు కదలని పరిస్థితి నెలకొందని సమాచారం.

**ఈ చిరుద్యోగికి ఇద్దరు అసిస్టెంట్లా?**

సాధారణంగా విద్యుత్ శాఖకు సంబంధించి కంప్యూటర్ ఆధారిత వివరాల నమోదుకు సంబంధించి గతంలో అవగాహన లేని ఉద్యోగులు ఉండడం తో వారి విధులను సైతం ఇతనే నిర్వర్తించేవా డని, ప్రస్తుతం అన్ని అర్హతలు కలిగిన ఉద్యోగు లు ఉన్నప్పటికీ కేవలం కుంటి సాకుతో ప్రధాన కార్యాలయంలో ఎక్కడికి కదలకుండా ఆ కుర్చీ వదలకుండా ఏకంగా భీష్మించుకు కూర్చున్నాడట. అయితే ఇతను ఎలాంటి విధులు నిర్వహించకుండా ఇతని కోసం మరో ఇద్దరు అసిస్టెంట్ ఉద్యోగులను ఏర్పాటు చేసుకొని మొత్తం వ్యవహారాలను వారే చూసుకునే పరిస్థితి నెలకొందనీ తెలుస్తోంది. ఇతను కేవలం ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఉన్నతాధికారులకు కర్త కర్మ క్రియ వీటిల్లో అన్ని వ్యవహారాలు అదనపు అర్హతలుగా

03

**నేటి నుంచి శ్రీ బూదగవి అభయాంజనేయ స్వామి ఆలయంలో**

## శ్రీరామనవమి రథోత్సవ వేడుకలు

**ఈనెల 6వ తేది ఉదయం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం**

**7వ తేది సాయంత్రం 6.15 ని.లకు నూతన రథోత్సవం**

**8వ తేది సాయంత్రం లంకా దహనం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని శ్రీశ్రీశ్రీ బూదగవి అభయాంజనేయ స్వామి దేవాలయం శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని నూతన రథోత్సవ వేడుకలకు ముస్తాబవుతోంది. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ షష్టి గురువారం (నేటి) 2025 ఏప్రిల్ 3వ తేదీ నుంచి 2025 ఏప్రిల్ 8వ తేదీ ఏకాదశి మంగళవారం వరకు ఆరు రోజుల పాటు నూతన రథోత్సవ వేడుకలు గ్రామంలో జరుగనున్నాయి. గ్రామస్తులు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సవాలకు ఈ ఏడాది నూతన రథాన్ని లాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం

మిగతా 3లో

## రేషన్.. పరేషాన్!



**90 శాతం లోపు లబ్ధిదారులకే సరుకులు**

- గత ఆరు నెలలుగా అదే పరిస్థితి
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

**చౌక ధరల దుకాణాల ద్వారా జరుగుతున్న నిత్యావసర సరుకుల పంపిణీపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. మరోవైపు ఈ- పోస్ విధానంలో ఎదురవుతున్న సాంకేతిక లోపాలు లబ్ధిదారుల సహనానికి పరీక్ష పెడుతున్నాయి. మరోవైపు ఉపాధి కోసం మరికొందరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. వేలిముద్రలు పడక సరుకులు అందని పరిస్థితి నెలకొంది. ప్రతినెలా 90 శాతం లోపే తీసుకుంటున్నారు. గత ఆరు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది.**

**తాడిపత్రి మేజర్ న్యూస్:**

తాడిపత్రి పట్టణ, రూరల్ ప్రాంతంలో మొత్తం ప్రభుత్వ చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. వీటిలో ఆన్లైన్ వ్యవస్థ కొన్నిచోట్ల మాత్రమే పనిచేస్తోంది. మరికొన్ని చోట్ల పాక్షిక ఆన్లైన్, మరికొన్ని గ్రామాల్లో ఇంటర్నెట్ సమస్యతో ఆన్లైన్లో నడుస్తున్నాయి. ప్రస్తుతం అంత్యోదయ అన్న యోజన కార్డులు 4848 ఉన్నాయి. జాతీయ ఆహార భద్రతా పథకం (ఎన్ఎఫ్ఎస్ఏ)లో కేంద్రం 40,403, రాష్ట్రం 4,811 కార్డులు మంజూరు చేసింది. ఒక్కో సభ్యుడికి నెలకు 5 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తున్నారు. ఒక కార్డు పై బియ్యం స్థానంలో జొన్నలు 1-3 కిలోలు తీసుకోవచ్చు. చక్కెర అరకిలో చొప్పున, కందిపప్పు కిలో రూ. 67 తో ఇవ్వాల్సి ఉంది. గతంలో రాగులు, గోధుమలు, గోధుమపిండి, ఉప్పు, చింతపండు, కారం, పసుపు పొడి, పామ్ ఆయిల్ ఇచ్చేవారు. గత కొద్ది నెలలుగా ఆయా రకాల సరుకులను ఇవ్వడం లేదు.

02



## అనంతకు ఎగ్గుల ధన్యవాదాలు

**ఎస్సీ సెల్ వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంపిక కావడంపై ఆనందం**

**పార్టీ విధేయుడికి పదవి కేటాయింపు పై సర్వత్రా హర్షం**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన రోజు నుంచి నేటి వరకు పార్టీ జెండాను ఎజెండాగా పెట్టుకొని వైఎస్ జగన్మోహన్ రెడ్డినే దైవంగా అనంతకు సైనికుడిగా సుదీర్ఘకాలంగా అనంతపురం జిల్లా నుండి నిస్వార్ధంగా పార్టీ కోసం పనిచేసిన ఎగ్గుల శ్రీనివాసులకు ఎస్సీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా అరుదైన అవకాశం లభించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా గౌరవ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి ఈ సందర్భంగా ఎగ్గుల కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం జిల్లా నుండి ఎగ్గులశ్రీనివాసులకు అవకాశం లభించడంపై

మిగతా 03

# రేషన్.. పరేషాన్!

▸▸ మొదటి పేజీ తరువాయి

తాడిపత్రి పట్టణ, రూరల్ ప్రాంతంలో 24 ఎండి యు వాహనాలు ఉన్నాయి. వీటిల్లో కొన్ని తిరగడం లేదు. ప్రతినెల 1 వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఎండియు వాహనాలు తిరగాలి. ఏ రోజు ఏ గ్రామంలో పంపిణీ చేస్తారని ముందస్తుగా సమాచారం అందించాలి. కాకపోతే ప్రజలకు తెలియజేయడం లేదు. వాహనం ఎప్పుడు వస్తుందో తెలియడం లేదు. కొందరు అందుబాటులో లేకపోవడంతో సరుకులు తీసుకోలేని పరిస్థితి నెలకొంది. మరి కొంతమంది ఆసుపత్రి, ఇతర ప్రాంతాలకు వెళ్లిన అందుకోవడం లేదు. స్వయం ఉపాధి కోసం ఇతర జిల్లాలు, రాష్ట్రాలు, విదేశాలకు వలస వెళ్లారు. బియ్యం, చక్కెర, జొన్నలు మాత్రమే ఇస్తున్నారు. ఈ మూడు రకాలను తీసుకోవడానికి కొందరు ఆసక్తి చూపడం లేదు. కొన్నిచోట్ల డీలర్లు పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు. ఎండి యు వాహనాలకు అన్నిచోట్ల డ్రైవర్లు లేకపోవడంతో సమస్య నెలకొంది. ఈ - పోస్ యంత్రాలు కూడా సాంకేతిక లోపాలతో మొరాయి స్తున్నాయి. ఐరిష్ పరికరాలను అన్ని దుకాణాలకు ఇవ్వలేదు. కొంతమంది వేలిముద్రలు పడకపోవడంతో సరుకులు తీసుకోలేని పరిస్థితి నెలకొంది. బయోమెట్రిక్ సమస్యతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది అక్టోబర్ నుంచి గత నెల వరకు చూస్తే ఏనెల కూడా 90 శాతం మించి సరుకులు తీసుకోలేదు. గత ఏడాది అక్టోబరులో (2024 అక్టోబరు) 43,945 మంది, నవంబర్లో 44,398 మంది, డిసెంబర్లో 44,375 మంది, ఏడాది జనవరి నెలలో 43,171 మంది, ఫిబ్రవరిలో 43,738 మంది, మార్చి నెలలో 43,489 మంది చౌక ధరల దుకాణాల్లో నిత్యవసర సరుకులు పొందారు.

## రాయంపల్లి గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ పనులు

**పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుంచి తడి, పొడి చెత్త వేరువేరుగా పోగుచేసి పారిశుధ్య కార్మికులకు అందించి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని రాయంపల్లిలో ఇంటింటి చెత్త సేకరణ పనులు చేపట్టారు. గ్రామంలోని పలు కాలనీలను సందర్శించి ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను పారిశుద్ధ కార్మికుల చేత సేకరించి సంపద సృష్టి కేంద్రానికి తరలించారు. గ్రామంలో ప్రజలు తమ ఇంటి పరిసరాలను చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన విషాద ఘటన మండలంలోని వెంకటాంపల్లి తండాలో బుధవారం చోటు చేసుకుంది. మృతుని బంధువులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు గ్రామానికి చెందిన యువకుడు రూపా నాయక్ (29) తన నూతన ఇంటికి క్యూరింగ్ చేస్తున్న క్రమంలో పైన వేలాడుతున్న విద్యుత్తు తీగలు ప్రమాదవశాత్తు తగలడంతో ఘటన చోటు చేసుకుంది. విద్యుత్ తీగలు తగలడంతో షాక్కు గురైన రూపా నాయక్ ఒక్కసారిగా కుప్పకూలి పోయినట్లు తెలిపారు. గమనించిన బంధువులు స్థానికుల సాయంతో బాధితున్ని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే రూపా నాయక్ మృతి చెందినట్లు నిర్ధారించారు. వైద్యులు భౌతిక కాయానికి శవ పరీక్షలు నిర్వహించి, మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి సహాయాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ సోదరులు సీనియర్ టిడిపి నాయకులు పయ్యావుల శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని ఆవులన్న గ్రామానికి చెందిన బాధితునికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పయ్యావుల శ్రీనివాసులు బుధవారం అందజేశారు. బాధితుడు మాబుకి వెన్నెముక ఆపరేషన్ చేయించుకోవడంతో రెండు లక్షల 25 వేల రూపాయలు చెక్కును అందించడం జరిగిందని తెలిపారు. సహాయం అందించినందు కు కూటమి ప్రభుత్వానికి, మంత్రి కేశవ్ కి సోదరుడు శ్రీనివాసులుకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్, వెంకటస్వామి, సుబ్బన్న, మనోహర, రామలింగయ్య, వన్నూరు వల్లి పాల్గొన్నారు.

## ఉత్తమ సమాజ నిర్మాణం యువతతోనే సాధ్యం..

**ప్రధానోపాధ్యాయులు వర్మ**

**కురుగుంట గ్రామంలో అట్టహాసంగా ప్రారంభమైన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట గ్రామంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ – 2, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నేషనల్ సర్వీస్ స్కీం స్పెషల్ క్యాంప్ ను ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కురుగుంట ఎంపి యు.పి హెచ్ఎం వర్మ ,ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. విష్ణు ప్రియ, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ పాల్గొని మెదటగా స్వామి వివేకనంద చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో యువత పాత్ర చాలా కీలకమైనదని ప్రపంచ దేశాల్లో అత్యధిక యువత శాతం గల దేశం భారతదేశం అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ సర్వీస్ స్కీం ద్వారా విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్నారని, విద్యార్థి దశలోనే నాయకత్వం లక్షణాలు మరియు సేవాభావాన్ని కలిగి ఉండాలని ఇలాంటి ప్రత్యేక శిబిరాల ద్వారా మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సమస్యలపై మరియు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వారికి తెలియజేయడం వాటివల్ల చేకూర్చే లబ్ధిని తెలియపరచడం. గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, బాల్యవివాహాలు, రక్తదానం ,పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య రుగ్మతల గురించి వారికి తెలియజేసి వికసిత్ భారత్ నిర్మాణానికి పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి కె మహేంద్ర పాల్గొన్నారు.

## ఎర్ర బ్యాడ్జీలతో విధులు నిర్వహించిన ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని, 2019 సర్క్యులర్ ను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రెండు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా ఎన్ఎంయూఏ డిపో కార్యదర్శి హెచ్.టీ. స్వామి ఆధ్వర్యంలో ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు బుధవారం ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.టీ. స్వామి మాట్లాడుతూ గత నాలుగు సంవత్స రాలుగా ఆగిపోయిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని, అక్రమ సస్పెన్షన్లను, అక్రమ తొలగింపులను ఆపాలని, ప్రభుత్వ జీఓ ప్రకారం మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులు ఇవ్వాలని, ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్దరించాలనే తదితర డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ కార్యదర్శి సతీష్ కుమార్, సహాయ కార్యదర్శి హెచ్ రమేష్, ప్రచార కార్యదర్శి నఫీస్, ఉద్యోగులు గోపీకృష్ణ, బాలాజీ నాయక్, బీపీ రెడ్డి, యు.ఎల్ నారాయణ, రాఘవ, వెంకటేశులు, హరినాథ్, సుకన్య, చిట్టెమ్మ, వెంకోజీ, వంశి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా పనిచేయాలి... ఎమ్మెల్యే



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసిమెలిసి సమిష్టి గా పనిచేయాలని అప్పుడే గ్రామాల్లో అనుకున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాగలుగుతామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. టిడిపి మండల కన్వీనర్ బర్ధివలి మాజీ సర్పంచ్ నాగేంద్ర నాయకులు ఆదినారాయణ, బేతాపల్లి గ్రామ నాయకులు ఆహ్వానం మేరకు గ్రామంలో బుధవారం జరిగిన పెద్దమ్మ దేవరా కార్యాక్రమానికి గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తనయుడు, గుత్తి టీడీపీ ఇంచార్జీ గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు. విచ్చేసిన వారికి గ్రామనాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పెద్దమ్మ అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడైన చిన్న చిన్న మనస్పర్ధలు రావడం సహజమేనని సర్దుకపోవాలని తెలిపారు. అప్పుడే సత్ఫలితాలు పొందవచ్చన్నారు. ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తానని ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా కలసి పరిష్కారించుకోవాలని చెప్పారు. నాయకుల మధ్య విభేదాలు వీడి పార్టీ అభివృద్ధి కృషి చేయాలన్నారు. మరి కొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల రాబోతున్నాయని వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, ప్రతాప్, బేతాపల్లి గ్రామ నాయకులు, వంకాయల శీనాప్ప, డీలర్ నాగరాజు, లాలు, శ్రీనివాసులు సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ వైకుంఠ, డీలర్ రమేష్, నాయకులు గోవర్ధన్ గౌడ్, వల్లా సాంబశివ యాదవ్ తో పాటు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ల్యాబ్ టెక్నీషియన్స్‌తో సమీక్షా సమావేశం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సమావేశ భవనంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి అధ్యక్షతన జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వున్న ల్యాబ్ టెక్నీషియన్స్ కు నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వివిధ జబ్బులతో వచ్చే వ్యాధిగ్రస్తులకు అవసరాన్ని బట్టి వారి పరిస్థితిని బట్టి డాక్టర్ సలహా మేరకు నాణ్యమైన పరీక్షలు తప్పని సరిగచేయాలని ఆదేశించారు. మరీముఖ్యంగా వ్యాధిగ్రస్తునికి వ్యాధి నిర్ధారణ జరిగినప్పుడే వ్యాధిని నయం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్స్ నిర్వహించే రికార్డ్స్ ని వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు, అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## సర్వేలను వేగవంతం చేయండి - ఆర్డీవో వసంత బాబు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు తహసీల్దార్, ఎంపీడీవో, ఈఓఆర్డీ, పంచాయతీ సెక్రెటరీలతో ఆర్డీవో వసంత బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీల్లో మిస్సింగ్ సిటిజన్స్, పి 4సర్వే, హౌస్ టు హౌస్, ఎస్ డబ్ల్యు పిసి, స్కిల్ డెవలప్మెంట్, వర్క్ ఫ్రం హోం మొదలైన 13 రకాల సర్వేలు పురోగతి గురించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ మిస్సింగ్ సిటిజన్స్ 1000 మంది, రెవెన్యూ ల్యాండ్ రికార్డ్స్ 325, ఆరోగ్యశ్రీ కార్డులు 298, ఉపాధి హామీ కార్డ్ 270 పెండింగ్లో ఉన్నాయని అన్ని సర్వేలను త్వరగా పూర్తిచేయాలని వీలైనంతవరకు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడడం వలన ఎక్కువ భాగం వాస్తవపురోగతి సాధించవచ్చునని ఆర్డిఓ తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డాక్టర్ ప్రియాంక, ఈఓఆర్డి నాగేశ్వరరావు శాస్త్రి, పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## 5న బాబు జగ్జీవన్ రాం జయంతిని జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని ఈనెల 5న నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహం నిర్వహిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాధిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత ఉదయం పదిన్నర గంటలకు జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు హాజరై జగ్జీవన్ రామ్ జయంతిని జయప్రదం చేయాలని డిడి రాధిక కోరారు.

# ఆచార్యుల పనితనం..
# పూర్తయిన నూతన రథం

**కూడేరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కూడేరులో పది రోజులలో జోడి లింగాల శ్రీ సంగమేశ్వరస్వామి రథోత్సవం గ్రామపెద్దలు జరుపను న్నారు. "క్రీస్తు శకం" 1600 శతాబ్దిలో ఆనాటి చోళ మహారాజులు నిర్మించిన శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానం నమ్మి కొలిచే భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. పూర్వము పెద్దలు తయారు చేయించిన స్వామివారి రథం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. చాలా సంవత్సరాలుగా దేవాలయం వద్ద అభివృద్ధి చేయదలచిన గ్రామ పెద్దలు నూతన రథాన్ని తయారు చేయించాలని ప్రయత్నించినా.. ఇప్పటివరకు సాధ్యపడలేదు. "శివుని ఆజ్ఞ లేనిదే చీము అయినా కుట్టదు" అంటారు పెద్దలు. ప్రస్తుతం అదే జరుగుతోంది గ్రామ పెద్దలు అకుంఠిత దీక్షతో సుమారు ఆరు నెలల కాలం నుండి నూతన రథం తయారీ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఉరవ కొండ మండలం నింబగల్లు గ్రామానికి చెందిన కోకా వరప్రసాద్ కుటుంబ సభ్యులు నూతన రథం తయారు కోసం కలపను అందజేశారు. కలప అందజే సిన దాత కోకా వరప్రసాద్ కాగా, నూతన రథం తయారు చేయించడానికి అవసరమైన కళాకారులు (ఆచార్యులు) ఉరవకొండ ప్రాంతం వారు కావడం గమనార్హం. రాజశేఖర్ ఆచార్య, . శరణ ఆచార్య,తిప్పయ్య ఆచార్య తదితరులు నూతన రథం తయారీలో నిమగ్నమయ్యారు. అంతేకాక ఈ ఏడాది స్వామివార్ల బ్రహ్మోత్సవాలలో కొత్త రథం లో పార్వతి పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ఉంచి ఊరేగించడానికి గ్రామ పెద్దలు సన్నద్ధమవుతున్నారు. ఇది ఇలా ఉండగా నూతన రథమునకు వుడ్ పాలిష్ వర్కర్స్ అప్పుడే పనులు మొదలుపెట్టారు. 1. గుంతకల్లు హనుమేష్ 2. రామాంజనేయులు,3. రాజేష్ లు కలిసి రంగులు వేయడానికి వేగంగా పనులు చేస్తున్నారు. రాబోవు శ్రీరాముల నవమి రోజున నూతన రథమునకు ప్రత్యేక పూజలు నిర్వహించడా నికి దేవాలయం ఈవో రమేష్ బాబు, గ్రామ పెద్దలు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. నూతన రథం తయారి కోసం కూడేరు గ్రామంతో పాటు, కూడే రు మండలానికి ఆ అర్ధనారీశ్వరుని భక్తులు లక్షలాది రూపాయలు విరాళాలు గా ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు గ్రామ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. నూతన రథం తయారు, దేవాలయం వద్ద అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన ఖర్చులు కోసం విరాళాలు ఇవ్వవల సిందిగా శివ భక్తులను ఈవో రమేష్ బాబు, గ్రామపెద్దలు కోరుతున్నారు.

# శ్రీరామనవమి రథోత్సవ వేడుకలు

▸▸ మొదటి పేజీ తరువాయి



చేశారు. శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి నూతన రథోత్సవ కార్యక్రమాలు అర్చకులు శ్రీ లక్ష్మీ కాంతారావు స్వామి ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఏప్రిల్ 3 వ తేదీ గురువారం ( నేడు ) ఉదయం గంగపూజ, గోపూజ, యోగశాల ప్రవేశము, గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్యప్రాసన, దేవానాంది, రక్షాధారణ, రిత్విక్వరణం, కలశ స్థాపన, స్వామివారికి పంచామృతాభిషేకం, బలిహరణ, మంగళహారతి నిర్వహించనున్నారు. సాయంత్రం ప్రదోషకాల పూజ, మృత్యుగ్రహణం, అంకురార్పణ, వాస్తు కలశ స్థాపన, వాస్తు పర్యగ్ని కరణం, అగ్ని ప్రతిష్ట, దీక్ష హోమం, రక్షజ్ఞ హోమము, వాస్తు హోమము, బలిహరణ, అష్టావధాన సేవ, మహా మంగళహారతి జరుగును. ఏప్రిల్ 4 శు క్రవారం ప్రాతః కాల పూజ, ఆంజనేయ స్వామి వారికి మన్యుసూక్త పురస్సర మధు అభిషేకం, అనంతరం గణపతి, నవగ్రహ హోమాలు, బలిహరణ మంగళహారతి ఉండును. సాయంత్రం శ్రీ అభయాంజనేయ స్వామికి మూల మంత్ర హోమము, బలిహరణ, అష్టావధాన సేవ, మంగళ హారతి జరుగును. ఏప్రిల్ 5 శనివారం ప్రాతః కాల పూజ, మహాన్యాస హోమం, ఏకాదశ వార రుద్ర హోమం, బలిహరణ, మంగళహారతి, సాయంత్రం ప్రదోషకాల పూజ, దీక్ష హోమం, స్వామివారికి సహస్రనామార్చన, అష్టావధాన సేవ, మంగళ హారతి నిర్వహణ ఉండును. ఏప్రిల్ 6 వ తేదీ ఆదివారం ఉదయం ప్రాతః కాల పూజ, సీతారామలక్షణ సమేత అభయాంజనేయ స్వామి హోమం, ఉదయం 10.45 నుంచి 11.45 వరకు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం, అన్నదాన ప్రసాద వితరణ జరగనున్నాయి. ఏప్రిల్ 7 వ తేదీ సోమవారం ఉదయాన్నే ప్రాతః కాల పూజ, గంగపూజ, అభిషేకం, 10.30 నిమిషములకు రథ హోమము, తదుపరి మడుగుతేరు, అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించనున్నారు. సాయంత్రం 6.15 ని.లకు భక్త జన సందోహం నడుమ శ్రీ అభయాంజనేయ స్వామి నూతన రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. చివరిగా ఏప్రిల్ 8వ తేదీ మంగళవారం ఉదయాన్నే మన్యుసూక్త పారాయణ సహిత, పంచామృత అభిషేకం, అష్టోత్తర సేవ, అన్న ప్రసాద వితరణ, తదుపరి సాయంత్రం శ్రీ అభయాంజనేయ స్వామి ఉత్సవ విగ్రహం ఊరేగింపు, తదనంతరం లంకా దహనం వేడుకగా నిర్వహించనున్నారు. శ్రీ శ్రీ శ్రీ బూదగవి అభయాంజనేయ స్వామి నూతన రథోత్సవానికి నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు తరలిరావాలని గ్రామస్తులు పిలుపునిచ్చారు.

# స్వామి సహకారం.. రెవెన్యూ సక్సెస్!

▸▸ మొదటి పేజీ తరువాయి

తనపై గౌరవం ఉంచుకొని తమ రెవెన్యూ సిబ్బంది పడిన నిరంతర శ్రమ అని ఆయన మాట్లాడిన తీరు, వాటర్, ఆస్తి పన్ను వసూళ్లలో నూ అన్ని డివిజన్ల కార్పొరేటర్ల సహకారం మరువలేని దనీ ఈ మొత్తం విజయం తనకు సహకరించిన తమ సిబ్బంది, నగరపాలక సభ్యులకు చెందుతుందని చెప్ప డంలోనే ఆయనకు విధుల పట్ల ఉన్న అంకితభావం అర్థం అవుతుంది.

## మొండి బకాయిలు వసూలయ్యేనా?

ఇదంతా ఒక కోణం అయితే ఆ బకాయి పడ్డ మిగిలి న రూ.26 కోట్లు చాలా ఏళ్ల నాటి మొండి బకాయిలు అని తెలిసింది. మరి ఈ మొండి బకాయిలు అనగా ( ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పోలీస్ శాఖకు చెందిన కమర్షియల్ భవనాలు, నగరంలోని పెద్దపెద్ద బడా బాబులవి అని తెలిసింది) మరి ఈ పన్ను వసూళ్లు చేసేది ఎవరు . స్వామి ఇందులో సక్సెస్ కాగలరా, రెవెన్యూ వసూళ్ల తోనే సరిపుచ్చుతారా? నగరపాలక ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న రూ, కోట్లాది రూపాయల( 14% టాక్స్ ఎగవేత, మింగుళ్ళు ) అవినీతి, అనంత నగరంలో రూ, కోట్లాది రూపాయల విలువైన నగరపాలక స్థలాల ఆక్రమణల విషయంపై కూడా దృష్టి సారిస్తారా? అలాగే ఇంజనీరింగ్, మెప్మా విభాగంలో జరుగుతున్న అవినీతిపై కూడా దృష్టి సారించి తనదైన ప్రత్యేక మార్కు వేసుకుంటారా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# ఉపాధి పనులు పెంచి ప్రజలకు ఉపాధిని కల్పిస్తాం - ఎంపీడీవో శ్రీనివాసులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఉపాధి పనులు పని దినాలను పెంచి ప్రజలకు ఉపాధి కల్పిస్తామని ఎంపీడీవో శ్రీనివాసులు పేర్కొన్నా రు. కనేకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు బుధవారం ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎనార్జీఎస్ మీటింగ్ ను నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో 2024-2025 సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులు మరియు చేయబోయే పనులు గురించి కూలీల సంఖ్యను పెంచడం కోసం, మరియు పనుల గుర్తింపు, పశువుల నీటి తొట్టెలు, కూలీలకు గరిష్ట వేతనం, పశువుల షెడ్లు, తదితర అంశాలపైన ఈ సమావేశం ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనంతకు ఎగ్గుల ధన్యవాదాలు

▸▸ మొదటి పేజీ తరువాయి



ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఆవిర్భవించిన రోజు నుంచి నేటి వరకు అనేక పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు పనిచేసిన ఎగ్గుల శ్రీనివాసులకు గుర్తింపు ఇవ్వడం నిజంగా హర్షించదగ్గ విషయమని పలువురు ఆ పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ఈ అవకాశం ఇచ్చిన జిల్లా, రాష్ట్ర నాయకులకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులైనటువంటి నాతోటి కార్యకర్తలకు నాయకులకు అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి నిజమైన సైనికులుగా ఉండడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎగ్గుల శ్రీనివాసులుకు పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఉపాధి సిబ్బందితో ఎంపీడీవో సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక ఎంపీ డీవో కార్యాలయం నందు బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో లక్ష్మీనారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పని కోరు దరఖాస్తులు టిడిపి నాయకులు మల్లికార్జున, ఎంపీడీవో లక్ష్మి నారాయణ పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైనందున ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలల్లో మండలానికి కేటాయించిన పనుల టార్గెట్ ను సాధించాలని, 100 రోజులు పని దినాలు, కుటుంబాల సంఖ్య పెంచాలని మరియు ప్రగతి నివేదికలు యందు జిల్లాలో మన మండలం ముందు వరుసలో ఉండుటకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మురళి, ఈసీ రామకృష్ణ, గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, సాంకేతిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 18ఏళ్లుగా..అతుక్కు పోయిన జితేంద్రుడు!

▸▸ మొదటి పేజీ తరువాయి

మారాయనీ కార్యాలయం మొత్తం కోడైకూస్తోంది. దీంతో స్వామివారి భక్తిని చాటుకుంటూ ప్రధాన కార్యాలయం వదిలి వెళ్లకుండా మొత్తం వ్యవహారాన్ని చక్కబెడుతున్నాడు. అతని పట్ల వివిధ కార్మిక సంఘాల వారు అనేక పర్యాయాలు ఫిర్యాదు చేసినా వాటిపై లెక్కలేని తనంతో వ్యవహరించి ఉన్నతాధికారులు అతనిని వెనకేసుకొస్తున్నారని తెలిసింది. ఇందుకు ప్రధాన కారణం అతని నుంచి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి ఆర్థికపరమైన లబ్ధి వస్తున్న నేపథ్యంలోనే అతనిని ఇక్కడి నుంచి మరో చోటికి బదిలీ చేయకుండా అధికారులు అతనికి పూర్తి సహకారాలు అందిస్తున్నారని ఉద్యోగులు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు.

## నిజాయితీ చిరుద్యోగులకు తలనొప్పిగా వ్యవహారాలు

విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో ప్రధాన అధికారుల వద్ద కేవలం కిందిస్థాయి ఉద్యోగులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటిక ప్పుడు చేరవేస్తూ వారి తలలో నాలుకలా మారాడు. ఆయా ప్రదేశాలకు సంబంధించి ఆర్థికపరమైన లబ్ధి అందుతుండడంతో ఇతడిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయకుండా ఇక్కడే ఉంచుకొని మొత్తం వ్యవహారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా వ్యవహరిస్తున్నారనీ తెలుస్తోంది. ఇతనితోపాటుగా ఇతని కుటుంబ సభ్యులను కూడా ఆయా ప్రాంతాలకు విధులకు వేసిన వారిని అనంతపురం లోనే విధులు నిర్వర్తించేలా పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నాడట. దీంతో వీరి కుటుంబ వ్యవహారంగా విద్యుత్ శాఖలో ఇతని హవానే ప్రధాన కారకమని తీవ్ర స్థాయిలో ఉద్యోగులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తగిన చొరవ చూపి ఇతనినీ బదిలీ చేయాలని కోరుతున్నారు.

# బడి పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలి




**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ బడుల్లో చదువుకునే బడి పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. బుధవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఎంఈఓ 2 తిమ్మప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట మండలంలోని రూపా నాయక్ తాండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, అక్కడ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పథకానికి సంబంధించి బియ్యము, గుడ్లు, చిక్కి, రాగి పిండి, బెల్లం నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని హెచ్ఎం షాలిమ్ కు సూచించారు. అదేవిధంగా వెంకటం పల్లి చిన్న తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో రెండో తరగతి విద్యార్థులు గణితంలో చతుర్విధ ప్రక్రియలు, తెలుగులో గుణింతాల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం జరుట్లరాంపురం కొట్టాల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన వంటగది పరిశీలించి నిర్వాహకులకు స్వచ్ఛ విద్యాలయం పై అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేసి, పాఠశాలలో రెండో తరగతి విద్యార్థిని మూడ్ వర్షిక పునః ప్రవేశం కొరకు ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం వినీల రాణి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బిల్డింగ్ బాడుగకు కావలెను**

అనంతపురములో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము ఏర్పాటు కొరకు 5వేల నుండి 6 వేల చ.అ. విస్తీర్ణము గల ఆర్.సి.సి. విశాలమైన పార్కింగ్ స్థలం గల బిల్డింగ్ బాడుగకు కావలెను. ఆసక్తి గల వారు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము నందు సంప్రదించగలరు.

**జిల్లా రిజిస్ట్రార్**
**జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము**
**డోర్ నెం.6/3/134, రాంనగర్,**
**ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, అనంతపురము.**

## చంద్రబాబుతోనే సుపరిపాలన..
## ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సుపరిపాలన సాధ్యమని అయన ప్రజా ప్రతినిధులకు ప్రజలకు చేరువ చేసి వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ రూపొందించారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని అనంతపురం రోడ్డు ప్రక్కన టిడిపి పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అయన తనయుడు, గుత్తి, పామిడి ఇంచార్జ్ యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు. సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కొరుతూ ఫిర్యాదులు అందజేశారు. వాటిని ఎమ్మెల్యే పరిశీలించారు. తాడిపత్రి రోడ్డు నుండి సుంకలమ్మ దేవాలయం వరకు 40అడుగుల, జేడ్ వీరారెడ్డి కాలనీ, సిమెంట్ రోడ్డు, 17వార్డు మారుతి నగర్ పైప్ లైన్, జంగాల కాలనీలో విద్యుత్ స్థంబాలు ఎర్పాటు చేయాలని వాటితో పాలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకేళ్లారు. వీటిని పరిశీలించి త్వరలోనే సమస్యలం పరిష్కరించే విదంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యుక్షుడు యంకే చౌదరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్ టిడిపి నాయకులు, జిలాన్, దిల్కాశీనా, ప్రతాప్, శ్రీపురం సర్పంచ్ లింగమయ్య, రాజా కోనంకి కృష్ణ, బాషాతో పాటు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలీలకు పని కల్పించడంలో నిర్లక్ష్యం చేయద్దు
### - ఎంపీడీవో లక్ష్మి శంకర్



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కూలీలకు పని మరియు బిల్లు చెల్లింపులు నిర్లక్ష్యం చేయదని ఎంపీడీవో లక్ష్మిశంకర్ ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏపీవో రవీంద్ర అధ్యక్షతన ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఎంపీడీవో లక్ష్మీశంకర్ మాట్లాడుతూ కూలీల పట్ల పని కల్పిస్తూ, పనిచేసిన కూలీలకు నిర్లక్ష్యం లేకుండా బిల్లులు చెల్లించాలన్నారు. 2024 - 25 సంవత్సరంలో 330128 పని దినాలను కల్పించగా అందులో 429 కుటుంబలు వందరోజులు పనిదినాలను కంప్లిట్ చేశారని, ఫార్మ్పాండ్ పనులను సగటుగ 270 రూపాయలు కూలి పడిందన్నారు. మండల వాప్తంగా 23 ఫార్పొండ్లను, 47 క్యాట్లే షెడ్లకు గాను 38 క్యాట్లే షెడ్ లను కంప్లీట్ చేసినట్లు ఏపిఓ రవింద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసి శర్మస్ వలి, ఉపాధిహామి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఉట్లపరుష కార్యక్రమం





**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రంలో తిక్కయ్య స్వామి 101 ఆరాధన మహోత్సవం సందర్భంగా ఉట్లపరుష కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నార్పల సుంకులమ్మ వీధికి చెందిన చిలమకూరు రామకృష్ణ అనే వ్యక్తి ఉట్ల మాను ఎక్కి అందరినీ అద్భుత పరిచడం జరిగింది. ఉట్ల మాను ఎక్కిన రామకృష్ణ, మొదటగా టెంకాయ కొట్టిన అశోక్ లకు తిక్కయ్య స్వామి ఆలయ సేవకులు సన్మానించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది.కార్యక్రమంలో వైసీపీ నాయకుడు నార్పల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ సుప్రియ, ఉప సర్పంచ్ శ్రీరాములు, సుబ్బయ్య, బొందలవాడ రంగయ్య, మనీలా శివయ్య, చికెన్ గోపాల్, కొట్టం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వినుడి వినుడి సాదిక్ లీలలు



### సబ్ రిజిస్ట్రార్‌గా ఎక్కడ పని చేసినా కాంట్రవర్సీ...

**ఫ్రీ హెూల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌లో యమదిట్ట...**

**పుట్టపర్తి డిఆర్ రిపోర్ట్ రాసినా చర్యల్లో జాప్యం...**

### యాడికిలోనూ అక్రమ రిజిస్ట్రేషన్‌లతో చెలరేగిపోతున్న వైనం...

**అనంతపురం మేజర్ న్యూస్**

ప్రస్తుతం యాడికి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న ఈయన చెన్నే కొత్తపల్లి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఈయన చేసిన పలు రిజిస్ట్రేషన్లు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. అయినా డోంట్ కేర్ అంటూ కాసుల కక్కుర్తి తో చట్టం ఇది తప్పని చెబుతున్నా.. తాను అనుకున్నది చేసేసాడు. ఫ్రీ హెూల్డ్ భూముల రిజిస్ట్రేషన్ లో యమ దిట్టగా ఖ్యాతికెక్కిన ఈయన డాక్యుమెంట్ నంబర్లలో (2492/2024, 2480/2024, 2345/2024) ఎకరాలకు ఎకరాలు 08 భూముల ను రిజిస్ట్రేషన్ చేసేసారు. ఇవి మచ్చుకు మాత్రమే. ఇలాంటి ఫ్రీ హెూల్డ్ భూముల రిజిస్ట్రేషన్ లో అనేకం సాదిక్ తనదైన శైలిలో ఎంతో సునాయాసంగా చేశారు. మరి అంతటి ఘనుడి వ్యవహారంపై పుట్టపర్తి డి ఆర్ కూడా సీరియస్ అయ్యారు.

**ఉమ్మడి అనంతపురం జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ వర్గాల్లో ఆయన ఎప్పుడూ హాట్ టాపికే. ఎక్కడ సబ్ రిజిస్ట్రార్‌గా పని చేసిన తనదైన శైలిలో కాంట్రవర్సీ చేస్తుంటారు. వినుడి వినుడి సాదిక్ లీలలు ఇంతింత కాదయ్యా అని ఆ శాఖ వర్గాలే సాక్షాత్తు అంటున్నాయి. మరి ఆయన లీలల్లో మచ్చుకు ఓ ఘటాన్ని పరిశీలిద్దాం.**

**తిలా పాపం తలా పిడికెడు అన్న ఫార్ములా ప్రయోగించారా..? సికె పల్లి 08 భూముల రిజిస్ట్రేషన్ లో ఎంత మొత్తంలో డబ్బులు చేతులు మారాయి..? ఇందులో ఎవరి పాత్ర నిడివి ఎంత ఉంది..? వంటి ఆసక్తికర అంశాలను ఆధారాలతో పాఠకుల ముందుకు నేటి దినపత్రిక తీసుకొస్తుంది.**

**పుట్టపర్తి డిఆర్ రిపోర్ట్ రాసినా చర్యల్లో జాప్యం..**

చెన్నే కొత్తపల్లి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన సమయంలో అనేక వివాదాస్పద రిజిస్ట్రేషన్లు చెయ్యడాన్ని ఆ శాఖ అధికారులు కూడా తీవ్రంగా తప్పు పట్టారు. ఒకటికి పలుమార్లు చెప్పి చూసినా సాదిక్ వినలేదు. మరలా మరలా ఫ్రీ హెూల్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేస్తుండడంతో పుట్టపర్తి జిల్లా రిజిస్ట్రార్ సహనం కోల్పోయారు. ఏకంగా డి ఐ జి కి రిమార్క్స్ తో కూడిన రిపోర్ట్ రాశారు. అయినా ఏముంది పుణ్యఫలం. సాదిక్ అవినీతి తంత్రంలో ఆ రిపోర్ట్ కాస్త కోల్డ్ స్టోరేజ్‌లో పడిపోయింది. డీఐజీ ఎందుకు సాదిక్ పై చర్యలు తీసుకోవడం లేదంటూ తాజాగా ఆ శాఖలోనే చర్చోపచర్చలు జరుగుతున్నాయి.

## పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించాలి
### ఎంపీడీవో కు వినతిపత్రం అందజేసిన పంచాయతీ కార్యదర్శులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలని మండల పంచాయతి కార్యదర్శులు ఎంపీడీవో, ఈ ఓ ఆర్ డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యదర్శులు మాట్లాడుతూ సర్వేలు చెయ్యండి అంటూ ఎంపీడీవోలు వత్తిడి హౌస్ టాక్స్ అంటూ డి ఎల్ పి ఓ లు వత్తిడి జి పి డి పి అంటూ డిపిఓ వత్తిడి అన్నీ మీరే చెయ్యాలి అంటూ ఈఓ పి ఆర్ మరియు ఆర్ డి వత్తిడి బి ఎల్ ఓ డ్యూటీస్ అంటూ తహసీల్దార్ వత్తిడి అటెండెన్స్ అంటూ జిఎస్డబ్ల్యూఎస్ డిఎల్డిఓ లు వత్తిడి పిజిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ రిపోర్ట్ కూడా మీదే అంటున్న పై అధికారులు వారు వత్తిడి పంచాయతి పనులు వదిలేశారని సర్పంచ్ లు గ్రామ ప్రజలు ఎస్ డబ్ల్యూ పిసి, ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పి ఆర్ వన్ యాప్ అంటూ డిపిఆర్సి వత్తిడి ఇంకా ఎన్నో, ఎన్నెన్నో దిక్కు తోచని స్థితిలో మా పంచాయతీ కార్యదర్శులు, వీటి పైన తీవ్రంగా వత్తిడి గుర్రై మనోవేదన కు గురవుతున్నామని, తీవ్ర ఇబ్బందులకు పడుతున్నామని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమైక్య తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వర్ల శంకర్, జగదీశ్, శ్రీరాములు, గోపాల్, శివ రంజని, ఉమా దేవి, పాండు, అశోక్, ప్రవీణ్, శోభన్ బాబు, రామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారి నూతన విగ్రహాలు చేయించిన కవితా నరసింహులు అండ్ సన్స్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయమునకు శ్రీరాముడు సీత లక్ష్మణుడు ఆంజనేయస్వామి పంచలో ఒక విగ్రహాలను కిలారి సునందమ్మ కవిత నరసింహులు దంపతులు ఉత్సవ విగ్రహాలను చేయించి ఆలయానికి అప్పగించారు. కనేకల్ గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి దేవాలయం నందు ఏప్రిల్ 6వ తేదీన శ్రీ సీతారాముల కళ్యాణం జరుగుతున్నది. ఈ సీతారాముల కళ్యాణానికి శ్రీ సీతారాముల కళ్యాణం జరిగే



కళ్యాణం నాడు జరిగే కళ్యాణానికి ముందుగానే శ్రీ సీతారాముల లక్ష్మణ నూతన విగ్రహాలను తెప్పించి శ్రీ చిక్కనేశ్వర దేవాలయం నందు పూజలు నిర్వహించి అక్కడ నుంచి మొదలుకొని ఊరేగింపుగా నిర్వహించి శ్రీ సీతారాము లక్ష్మణ విగ్రహాలను శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా నిర్వహించారు. అనంతరం సీతారామ లక్ష్మణ స్వామివార్ల విగ్రహాలను ఆలయంలో ఉంచారు. ఈ కార్యక్రమంలో కవిత ఎర్రి స్వామి సరస్వతి భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు, ఉపాధి కూలీలతో పాటు ప్రజలు వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ తెలిపారు. బుధవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మోపిడి గ్రామంలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు బయట ఎవరు ఎండలో తిరగరాదని సూచించారు. అత్యవసరమై ఎక్కడికైనా వెళ్లేటప్పుడు వెంటనీరు తీసుకెళ్లాలని, నల్లటి దుస్తులు ధరించరాదని, తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. కాలికి చెప్పులు, తలకు టోపీ లేదా తలపాగా ధరించాలని చెప్పారు. ఎవరైనా ఎక్కువ సమయం ఎండలో పనిచేస్తే తలనొప్పి, తల తిరగడం, నీరసం, జ్వరం, నాలుక ఎండిపోవడం, స్పృహ కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చెట్టు నీడకు తరలించి ప్రథమ చికిత్స అందించి, వెంటనే ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. వేసవికాలంలో గృహంలో అందుబాటులో ఉన్న ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, పుచ్చకాయ, కొబ్బరి బొండం లాంటి అధిక నీటి శాతం కలిగిన వాటిని తీసుకుంటే మేలన్నారు. అనంతరం గ్రామస్తులకు వడ దెబ్బకు సంబంధించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, సి హెచ్ ఓ హెబ్సిబా, ఏఎన్ఎం అనూష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా రైతు వెంకటమ్మను అభినందించిన కలెక్టర్



రొళ్ల మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం రొళ్ల మండలం హనుమంతనపల్లి గ్రామానికి చెందిన వెంకటమ్మ అనే మహిళ రైతు తన వ్యవసాయ పొలంలో అంతర పంటలు పండించి వాటి ద్వారా మంచి దిగుబడి ఫలితాలను సాధించుకున్న మహిళా రైతు వెంకటమ్మకు సంబంధించిన వ్యవసాయ పొలాన్ని సందర్శించి మహిళా రైతు వెంకటమ్మ ద్వారా ఆమె పండిస్తున్న అంతర పంటల గురించి వాటి పెట్టుబడులు, దిగుబడులు ఫలితాల గురించి అడిగి తెలుసుకుని ఆమెకు అభినందనలు తెలియజేసిన సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆటిజం అవగాహన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ప్రభుత్వాసుపత్రి లో ఓ పీ. 99లో ప్రపంచ ఆటిజం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈ.బీ.దేవి హాజరై, ఆటిజం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్బిఎస్కే డిఈఐసి ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా. జి. నారాయణస్వామి పర్యవేక్షణలో నిర్వహించారు. అలాగే క్షేత్రస్థాయి జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం మనోవైద్య నిపుణులు డా. విశ్వనాథ్ రెడ్డి మరియు మానసిక వైద్య విభాగం నుండి వచ్చిన డా. రవి నాయక్ ఆటిజం వ్యాధి లక్షణాలు, పిల్లల్లో కనిపించే సమస్యలు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సా విధానాలు గురించి విశదంగా వివరించారు. డిఈఐసి బృందం ఉచితంగా కలర్ బుక్స్, స్కెచ్ పెన్సిల్స్, కలర్ క్రేయాన్స్ పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ఆలంబన జనార్ధన్, సహృదయ సేవా సమితి బాలకృష్ణ ఉచిత భోజన ఏర్పాట్లు చేశారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులకు మానసిక ధైర్యం కల్పించడంతో పాటు, వారికి అందుబాటులో ఉన్న చికిత్స విధానాలను వివరించడమైనది.

## జిరిగేపల్లి అమ్మాజీ ఆలయంలో ఎలుగు బంట్లు హల్చల్..



రొళ్ల మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా రొళ్ల మండల పరిధిలో గల జిరిగేపల్లి గ్రామ సమీపాన గల అటవీ ప్రాంతం లో వెలసిన అమ్మాజీ ఆలయంలోకి మూడు ఎలుగు బంట్లు ప్రవేశించి హల్చల్ చేశాయి వాటికి ఆహారం దొరక్క పోవడంతో అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న అమ్మాజీ ఆలయంలోకి ఆహారం కోసం ప్రవేశించి ఆలయ ప్రాంగణంలో తిరుగుతూ చాలా సేపటి వరకు హల్చల్ చేశాయి.అనంతరం ఆలయంలో అమర్చిన సైరెన్ మోగడంతో భయంతో బయటకు పరుగులు పెట్టాయి ఆ సమయంలో ఆలయంలో అర్చకులు గాని భక్తాదులు గాని లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

## సైన్స్ పోటీలలో చిన్మయ చిన్నారుల ప్రతిభ



హిందూపురం మేజర్ న్యూస్:- డిబీ కాలనీ లోని డీవీడీబీఎస్ చిన్మయ విద్యాలయ విద్యార్థులు జాతీయ విజ్ఞాన దినోత్సవం సం దర్భంగా జన విజ్ఞాన వేదిక వారు నిర్వహించిన యురేకా ఆన్లైన్ సైన్స్ ప్రయోగాల జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని పర్యావరణం, సుస్థిర అభివృద్ధి అనే అంశంలో 8 వ తరగతి విద్యార్థిని పూర్ణిక రాయల్ జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా మూఢనమ్మకాలు శాస్త్రీయ దృక్పథం అనే అంశంలో 9 వ తరగతి విద్యార్థిని అచ్యుత రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది. వారితోపాటు సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో 9వ తరగతి విద్యార్థిని సుహానా పాల్గొని ప్రశంసా పత్రాన్ని అందుకుంది .సైన్స్ పోటీలలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా వారికి విజ్ఞాన పరంగా మంచి అవగాహన కలిగి ఉంటారని పాఠశాల కరస్పాండెంట్ డివిఎల్ భీమరాజు అన్నారు పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యాలయ మేనేజ్మెంట్ కరస్పాండెంట్ డివిఎల్ భీమరాజు ప్రిన్సిపల్ కే సరళ , వైస్ ప్రిన్సిపల్ కేఎస్ మహేష్ బాబు , సైన్స్ కోఆర్డినేటర్ పి మారుతి, ఆఫీస్ ఇంచార్జ్ వై చంద్రశేఖర్ యాదవ్, జన విజ్ఞాన వేదిక హిందూపురం ప్రెసిడెంట్ బి రామకృష్ణ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మరియు బహుమతులను అందించి వారిని అభినందించారు.

## కలియుగ దైవాన్ని దర్శించుకున్న టిడిపి నాయకుడు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : తిరుమలలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి బుధవారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం లో ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందేలా చూడాలని స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.

# పేదరాలి ప్రాణంపై 'పల్లె' పడగ!

- సేవా ట్రస్టు పెట్టుకుంటున్నందుకు కక్ష - గ్రామస్తుల సమక్షంలోనే 'పల్లె' అనుచరుల అరాచకం
- మహిళపై బూతులు తిడుతూ చెప్పులతో దాడి - పాపిరెడ్డిపల్లి లింగమయ్య తరహాలోని నిన్ను చంపేస్తాం
- టీడీపీ నాయకుల ఆటవిక చర్య - జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు బాధితురాలి నిరసన
- ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఫోన్లో ఎస్పీతో వేడుకోలు





**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సమాజానికి తన వంతు సేవ చేయాలనే సంకల్పంతో సొంత ఊళ్ళో ఓ చారిటబుల్ ట్రస్ట్ పెట్టాలనుకున్న ఓ పేద మహిళపై 'పల్లె' అనుచరులు నాగుపాముల్లె పడగ విప్పారు. తమనే ఎదురు ప్రశ్నించిందన్న ద్వేషంతో రగిలిపోయారు. గ్రామస్తులంతా చూస్తూ ఉండగానే ముగ్గురు వ్యక్తులు కే లక్ష్మీదేవి అనే మహిళపై బూతులు తిడుతూ మూకుమ్మడిగా చెప్పులతో దాడి చేశారు. 'రక్షించండి..' అంటూ వేడుకుంటు న్నా... అక్కడ గుమ్మిగూడిన గ్రామస్తులంతా వేడుక చూశారే తప్ప... ఆమెపై జరుగుతున్న దాడిని అడ్డుకునేందుకు ఎవరరూ సాహసించలేకపోయారు. దీంతో బాధితురాలు లక్ష్మీదేవి పుట్టపర్తి లోని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసింది. ఈ అమానుష ఘటనకు సంబంధించి బాధితురాలు లక్ష్మీదేవి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాది శ్రీ సత్య సాయి జిల్లా అమడుగూరు మండల పరిధిలోని మహమ్మదాబాద్. నా పేరు కె. లక్ష్మీదేవి. నా భర్త పేరు రాజారెడ్డి. నా వంతు బాధ్యతగా నేను అనాధ పిల్లలు, వృద్ధులకు ఓ ఆశ్రమం ఏర్పాటు చేయాలని 2024 డిసెంబర్ 5న ఓ చారిటబుల్ ట్రస్ట్ ను రిజిస్టర్ చేయించాను. నాకున్న 20 సెంట్లు పొలంలో ఇందుకోసం ఒక షెడ్డు వేయించాను. నాకున్న మూడు సెంట్ల ఇంటి స్థలం అమ్మి నా పొలంలో షెడ్ నిర్మించుకుంటున్నాను. నాకు, నా కుటుంబ సభ్యులకు ఏ రాజకీయ పార్టీతోను సంబంధాలు లేవు. నేను ఒక పేద మహిళను. నా సేవా సంకల్పాన్ని చూసి ఓర్వలేక మా గ్రామానికే చెందిన ముగ్గు రు తెలుగుదేశం పార్టీ నాయకులు రాము, వెంకటేష్, సురేష్ కలిసి నేను అక్కడ షెడ్డు కట్టకూడదు అంటూ అడ్డుకున్నారు. ఎందుకని? వారిని ప్రశ్నించగా.. గ్రామస్తులు అందరి సమక్షంలో నన్ను నోటికొచ్చినట్లు బూతులు తిడుతూ నాపై చెప్పులతో సామూహికంగా దాడి చేశారు. షెడ్డు నిర్మించావంటే రామగిరి పాపిరెడ్డి పల్లి లింగమయ్య తరహాలోనే నిన్ను చంపేస్తాం అంటూ బెదిరించారు. ఆ ముగ్గురు టిడిపి నేతలు ప్రతిరోజూ తమ ఇంటి వద్దకు వచ్చి.. ' మా వెనుక మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఉన్నారు. ప్రభుత్వం ఇప్పుడు మాది. నిన్ను చంపి పడేస్తాం. ఎవరు నీకు దిక్కు? అంటూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పల్లె రఘునాథరెడ్డి, పల్లె సింధూర అనుచరులైన ఆ ముగ్గురు టిడిపి నాయకుల నుంచి మాకు ప్రాణహాని ఉంది. 'పాత రాళ్లతో కట్టేందుకు నీకు యోగ్యత లేనప్పుడు... షెడ్డు నిర్మాణం నిలిపెయ్... ' అని హెచ్చరిస్తున్నారు. నాకు, మా కుటుంబ సభ్యులకు ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే భయంగా ఉంది' అంటూ బాధితురాలు లక్ష్మీదేవి జిల్లా ఎస్పీ రత్నకు ఫోన్ చేసి కన్నీరు మున్నీరుగా విలపించారు. వెంటనే తమకు టిడిపి నాయకుల నుంచి ప్రాణ రక్షణ కల్పించాలని వేడుకున్నారు. అనంతరం బాధితురాలు పుట్టపర్తి డిఎస్పీ కార్యాలయంలోనూ, నల్లమాడ పోలీస్ స్టేషన్ లోనూ తమపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



గార్లదిన్నె మేజర్ న్యూస్: ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం అన్ని బండారు శ్రావణి పేర్కొన్నారు .మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డిఓ కేశవ నాయుడు మరియు మండల అధికారులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి నేరుగా వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించిన నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ కు సంబంధించిన అర్జీలు అధికంగా వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వం రీ-సర్వే పేరుతో చేసిన భూ తప్పిదాలు గురించి, భూ యజమానులు కు తెలియకుండా భూ మార్పిడి, ముఖ్యంగా ఎస్సి, ఎస్టీ, బలహీన వర్గాల భూములు పై దౌర్జన్యాలు చేసిన సంఘటనల పై వినతులు వచ్చాయని,వీటన్నింటి పై విచారణ జరిపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఈ రమ్య, ఎంపీడీవో యోగానంద రెడ్డి , ఏవో సోమ శేఖర్ మండల కన్వీనర్ పాండు , డిసి చైర్మన్ చంద్రశేఖర్, బాలకృష్ణ చల్ల నాగరాజ్ , , సామల మధు, గుత్తా హరి తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకై భూముల పరిశీలన..

- ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామ రాజు, కలెక్టర్ చేతన్ కుమార్, ఆర్డీవో ఆనందకుమార్., మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆర్ అనంతపురం గ్రామం వద్ద పరిశ్రమల ఏర్పాటు కోసం బుధవారం ఏ ఎల్ ఐ సి చైర్మన్ మంతెన రామరాజు, కలెక్టర్ చేతన్ కుమార్, ఏపీ ఐ సి జెడ్ ఎం సువాన సోనీ అదేవిధంగా పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కుమార్ మండల అధికారులతో కలిసి భూములను పరిశీలించారు. మడకశిర పర్యటనలో భాగంగా గతంలో సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవతో దాదాపు 4 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు నెలకొల్పి స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామన్నారు. వర్షాలు లేక బీడు భూములుగా ఉండడంతో స్థానిక రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. బీడు భూముల్లో సోలార్ పార్క్ ఏర్పాటు చేస్తే రైతులకు ఎకరాకు 30 వేల చొప్పున సంవత్సరానికి ఆదాయం వస్తుందని ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, జిల్లా కురుబఅధ్యక్షులు గోవిందప్ప, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

- ప్రిన్సిపాల్ మహాలక్ష్మి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రిన్సిపాల్ మహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు మల్లికార్జున ప్రభాకర్ పెద్దన్న తదితరులు మండల పరిధిలోని పలు గ్రామాలలో, పట్టణంలోని ముఖ్యమైన కూడలిలలో వారు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మహాలక్ష్మి మాట్లాడుతూ నైపుణ్యం, అనుభవం గల అధ్యాపకులచే విద్యా బోధన జరుపుతున్నామని, ప్రతి సంవత్సరం మంచి ఫలితాలను వస్తూ పట్టణములో ఓ మంచి గుర్తింపు కలిగిన పాఠశాలగా ఉందని వారు తెలిపారు. ప్రైవేట్ కళాశాలలో ఫీజుల బెడద ఉంటుందని, అదే ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం ద్వారా ఎటువంటి డబ్బు తీసుకోకుండా ఉత్తమమైన బోధనను బోధించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు కూడా వర్తించడం జరుగుతుందని తెలిపారు. చదువుతోపాటు క్రీడలు,



యోగ, ఆరోగ్యంలాంటి వాళ్ళ విషయాలను కూడా కళాశాలలో నేర్పించడం జరుగుతుందన్నారు. కావున పదవ తరగతి ఉత్తీర్ణత చెందిన విద్యార్థులను తల్లిదండ్రులు మా ప్రభుత్వ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ కు, ద్వితీయ సంవత్సరానికి చేర్పించాలని వారు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహించడం జరుగుతుందని, తద్వారా మా కళాశాలలో బాలికల సంఖ్య పెంచేందుకు తాము కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు.

## టిడిపి పాలనలో హైమాక్స్ వెలుగులు

**-లక్ష్మీచెన్నకేశవపురం సర్కిల్లో హైమాక్స్ లైట్లు అమర్చుతున్న మున్సిపల్ సిబ్బంది.**
**-గత వైసీపీ ఐదేళ్ల పాలనలో అంధకారమే.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవపురం సర్కిల్లో బుధవారం మున్సిపల్ సిబ్బంది హైమాక్స్ లైట్లు అమర్చారు. హైమాక్స్ లైట్లు మరమత్తులు కావడంతో గత వైసీపీ ఐదేళ్ల పాలనలో అంధకారంగా ఉండేది. హైమాక్స్ లైట్లు మరమత్తులు చేపట్టాలని పలువురు కౌన్సిలర్లు కూడా కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అయినా అధికారులు పట్టించుకోలేదు. చివరికి టీడీపీపట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్నాయుడు మున్సిపల్ కమిషనర్కు సమస్యను ఆయనకు తెలియజేసి హైమాక్స్ లైట్లు వేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో లక్ష్మీచెన్నకేశవపురం సర్కిల్లో వెలుగులు వచ్చాయి.

### టీడీపీతోనే

# యాదవుల అభివృద్ధి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత**



సోనందేపల్లి, మేజర్ న్యూస్ : టీడీపీతోనే యాదవుల ఉన్నతి అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. యాదవులను వ్యాపారులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నర్సింహాయాదవ్ సహా డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారధితో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. యాదవులకు రాజకీయంగా, ఆర్థికంగా టీడీపీ ప్రభుత్వాలతోనే సాధ్యమని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుత కేబినెట్ లో 8 మంది బీసీలను మంత్రులుగా సీఎం చంద్రబాబు అవకాశమిచ్చారన్నారు. వారిలో సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారధి యాదవ సామాజిక వర్గానికే చెందినవారన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను పల్లా శ్రీనివాస యాదవ్ కు అప్పగించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగానూ యాదవ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ను నియమించారన్నారు. యాదవులకు గొర్రెలు, మేకలు, గోవుల యూనిట్లు అందజేయడానికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. యాదవులను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించారన్నారు. ఊరిలోనే ఉండి పశువుల మేత ఆర్థికంగా లబ్ధి కలిగేలా పశుగ్రాసం సాగుతో పాటు పశువుల ధాణా కూడా అందజేసేలా చర్యలు తీసుంటున్నట్లు మంత్రి సవిత వివరించారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ల నారాయణరావు, వీరంకి గురుమూర్తి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ కూటమి నాయకులు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పెనుకొండ నుంచి రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా కేశవయ్య ప్రమాణస్వీకారంలో పాల్గొనడం జరిగింది. ఆయన వెంట పెనుగొండ నియోజకవర్గ యాదవులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## కలిసిమెలసి జీవించండి..

## గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయి

**-ప్రతి ఒక్కరూ చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి.**
**-గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరించిన యెడల పోలీసులకు సమాచారం ఇవ్వాలి.**
**-రూరల్ ఎస్సై శ్రీనివాసులు.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** గ్రామ ప్రజలందరూ కూడా చట్టపరిధిలోనే జీవించితే సుఖవంతమైన జీవితము లభిస్తుందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు సిబ్బందితో కలిసి మండల పరిధిలోని నేలకోట తండాలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ.... గొడవలకు దూరంగా ఉండాలని, పేకాటకు దూరంగా ఉండాలని, మద్యానికి బానిస కాకూడదని తెలిపారు. సైబర్ క్రైమ్ పై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలని, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, అలా ఇస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డైల్ 100, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చినా రూరల్ పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో మహిళా పోలీసులు ఉంటారని, వారికి కూడా సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామములో కొత్త వ్యక్తులు సంచరించిన యెడల మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు కూడా దూరంగా ఉండాలని వారు తెలియజేశారు.

### నారాయణ పాఠశాలలో

## హాస్టల్ మూసివేతకు డీఈవో ఆదేశాలు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహిస్తున్న హాస్టల్ మూసివేతకు శ్రీ సత్య సాయి జిల్లా విద్యా శాఖ అధికారి క్రిస్టప్ప ఆదేశాలు జారీ చేసినట్లు మండల విద్యాధికారి జాన్ రెడ్డెప్ప మీడియాకు తెలిపారు. డిఈవో ఆదేశాలతో బుధవారం గోరంట్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో నిర్వహిస్తున్న హాస్టల్ భవనానికి తాళాలు వేసినట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ నుండి ఆదేశాలు వచ్చేంతవరకు హాస్టల్ నిర్వహించరాదని పాఠశాల సిబ్బందికి సూచించారు. అయితే ఇప్పటికే గిరిజన విద్యార్థినిపై అసభ్యంగా ప్రిన్సిపాల్ లక్ష్మీపతి ప్రవర్తించాడనీ జిల్లా ఎస్పీ కు తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో ఫోక్సో మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ప్రస్తుతం 14రోజుల రిమాండ్ లో ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మృతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని చాలకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తలారి నరసయ్య అనారోగ్యంతో బాధప డుతూ ఈరోజు స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న సోమందేపల్లి మాజీ జెడ్పిటిసి ఆర్ వెంకటరమణ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు , మండల కన్వీనర్ సిద్ధ లింగప్ప, భాను కీర్తి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, సుధాకర్ రెడ్డి, కేతగాని చెరువు రామకృష్ణ, లోకేంద్ర, చాలకూరు రామాంజి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు నరసయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ అన్ని విధాలు అండగా ఉంటుందని తెలియజేశారు.

## ఈద్గా కమిటీ అధ్యక్షులుగా షాష



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జామీయా మసీదులో బుధవారం ఈద్గా నూతన కమిటిని ఎన్నుకున్నారు. అన్సర్ బాషా ఆధ్వర్యంలో ఐదు మసీదుల ముస్లిం సోదరుల నడుమ ఈ ఎన్నిక నిర్వహించారు. ఈద్గా కమిటి నూతన అధ్యక్షుడిగ బంగారు షాపు షాషాను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగ యుడి బాబు, కార్యదర్శిగ కాశీం, మహబూబ్ బాషా, క్యాషియర్ లు గా మేస్త్రీలు నజీర్, అక్రమ్ బాషా, ప్రధాన కార్యదర్శిగ ఫరీద్ ఎన్నికయ్యారు. ఇందులో భాగంగా గౌరవ అధ్యక్షులుగా ఆపరేటర్ అల్లాబకష్, అక్బర్, మహమ్మద్, టిడి బాబా, యుడీ కుళ్ళాయప్ప,యస్ ఎం బాషా, అన్సర్ బాషా, డౌలా బాషా, వాజీద్, మేస్త్రీచాంద్ బాషా, డోల్ బాబు, మెకానిక్ నూరు, బాబాఫక్రోద్దీన్ లను ఎన్నుకున్నారు. అదే విధంగా ఐదు మసీదుల నుండి 21మంది మెంబర్లుగా ఏన్నుకుని, ఈద్గా కమిటి సమాచార ప్రతినిధి, మీడియా సమాచారా ప్రతినిధిగా బిగ్ టీవీ రిపోర్టర్ బాబాఫక్రోద్దీన్ ను నూతన కమిటి నియమించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు స్వీట్స్ తినిపించుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈద్గాను అభివృద్ధి చేసుకుంటామని ఈ సందర్భంగా ఎన్నికైన వారు తెలియజేశారు.

### జాతీయ స్థాయి బాస్కెట్ బాల్

## పోటీలకు ధర్మవరం బాలుడు ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయిలో ఈ నెల ఏప్రిల్ 2 నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు చిత్తూర్ నగరంలో నగరంలో జరిగే ఆంధ్రప్రదేశ్ యూత్ బాస్కెట్బాల్ రాష్ట్ర జట్టు క్యాంపుకు ధర్మవరం పట్టణానికి చెందిన ఎం కార్తీక్ నాయక్ బాస్కెట్బాల్ క్రీడాకారుడు ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 8వ తేదీ నుండి 11వరకు కాకినాడ జిల్లా పిఠాపురంలో జరిగిన ఉమ్మడి బాలుర బాస్కెట్బాల్ జిల్లా జట్టు తరఫున పాల్గొని ప్రతిభ ఎంపికయ్యారని తెలిపారు. వీరి ఎంపిక పట్ల, ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రా రెడ్డి, ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్, గవర్నమెంట్ హై స్కూల్ పిడి. నాగేంద్ర హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో రాణించి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు.

## టీబీ పేషెంట్స్ ఇంటిలోని వారికి టీకాలు వేసిన నివారణ అధికారి



కదిరి, మేజర్ న్యూస్: కదిరి అర్బన్ హెల్త్ సెంటర్లను బుధవారం జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి డాక్టర్ తిప్పయ్య సందర్శించారు. ఈ సందర్భంగా టిబి పేషెంట్స్ ఉన్న ఇళ్లను ఆయన సందర్శించి ఇంటిలోని వారికి టీకాలు వేయడం జరిగింది. ఇటిక ఉద్దేశం టీవీ ఉందా లేదా అని నిర్ధారించుకోవడానికి ఉపయోగపడుతుందని, పీక వేయడం వలన వేసిన చోట వాపు వస్తే పాజిటివ్ అని వారికి మందులు ఇవ్వాలని నెగిటివ్ వస్తే వారికి ప్రివెంటివ్ మెడిసిన్ ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. పట్టణంలోని నిజాం వలి కాలనీ మూర్తి పల్లి కుటాగుల రాజీవ్ గాంధీ నగర్ లోని యూపీహెచ్సీ లను ఆయన సందర్శించి, టీబీ రహిత దేశంగా మార్చడానికి మనమంతా కృషి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్లికార్జున, సిపిఎం నాగేంద్ర కుమార్, యు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్ కృష్ణ కళ, టిబి సూపర్వైజర్లు శ్రీనివాసులు, మురళీధర్ రెడ్డి, పద్మావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత సర్క్యులర్‌ను అమలు చేయాలి



కదిరి, మేజర్ న్యూస్ : 2019లో ఆర్టీసీ ఉద్యోగుల రక్షణ కొరకు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన జి.వొ నెంబర్:19ను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని బుధవారం కదిరి డిపో నందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి ఆర్టీసీ యాజమాన్యం పైన నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కదిరి డిపో నందు మొదటి డ్యూటి నుండి ఉద్యో గులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి, విధుల లో పాల్గొన్నారు. ఉద్యోగ భద్రత సర్క్యులర్ ను అమలు చేయడము వలన ఉద్యోగులలో మనోధైర్యం,ఆత్మ విశ్వాసం పెరిగి, సంస్థ ఆదాయం ను పెంచే వారని, కాని ఇప్పుడు భయాందోళనలో ఉన్నారని కదిరి డిపో అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. పెండింగ్ లో ఉన్న బకాయిలు ఇవ్వాలని, హెల్త్ స్కీం కాకుండా ఆర్టీసీ ఉన్నప్పుడు వున్న స్కీం లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమం లో రీజినల్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, నరసింహులు, బయరెడ్డి, రవి నాయక్, మదార్ వలీ, సలీం బేగ్, శ్రీనివాసులు, నూర్ మహమ్మద్, సాయినాథ్ పాల్గొన్నారు.

## వార్షిక రుణ, జీవనోపాధుల ప్రణాళిక శిక్షణ కార్యక్రమం



పరిగి మేజర్ న్యూస్: మండలకేంద్రం జయమంగళి మండల సమాఖ్య ఆఫీస్ నందు మోద, శ్రీరంగారాజులపల్లి, ధనాపురం, వన్నంపల్లి క్లస్టర్ లోని వివోఏ, మరియు ఏ న్యుమరేటర్స్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సీఈఓ గౌరవ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలు మేరకు సెర్ప్ ద్వారా సభ్యురాలు వార్షిక రుణ మరియు జీవనోపాదులు 2025-2026 ప్రణాళిక శిక్షణ కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి డీపీఎం ఫైనాన్స్ ఏరియా కోఆర్డినేటర్ కె.రామిరెడ్డి హాజరయ్యారు అనంతరం వాళ్లు మాట్లాడుతూ యానిమేటర్ వివోఏ వారితో శిక్షణ అంశాలు యాప్ లో ఉన్న విషయాలు ప్రతి సంఘం లో ఉన్న సభ్యులకు ఈ ఆర్థిక సంవత్సరములో రుణాలు ఏ నెలలో కావాలి ఎంత మొత్తం, ఎ కార్యక్రమానికి అవసరం గురించి ముందుగా గ్రామం లో ఉన్న సంఘలలో ఉన్న సభ్యులు కుటుంబ సభ్యులుతో చర్చించికొని తరువాత సంఘం సర్వే పూర్తి చేయడం జరుగుతుంది అని ఈ సర్వే ఎన్యూమరేటర్ యాప్ లో ప్రతి గ్రామం నందు ఒక్కరికి ఐదు సంఘాలు మ్యాప్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామేశ్వరరెడ్డి యల్ సి విజయభాస్కరరెడ్డి సీసీలు భారతమ్మ రామచంద్ర, మల్లికార్జున వెంకటేష్, నరసన్న, కవిత తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ డెలివరీలు జరిగేలా చర్యలు : మెడికల్ ఆఫీసర్ రోహినాథ్



శింగనమల,మేజర్ న్యూస్ :ప్రభుత్వ ఆసుపత్రులలో 100 శాతం సాధన డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకుంటామని సీహెచ్ సీ వైద్య అధికారి డాక్టర్ రోహినాథ్ తెలియజేశారు. శింగనమల సీహెచ్ సీ వైద్యశాలలో ఎర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ రోహానాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీలు, మాతా శిశు సేవలు పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్‌గా పరీక్షలు నిర్వహించి వంద శాతం సాధారణ డెలివరీలు జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతి చెకప్, ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలని ఇందుకు గాను క్షేత్రస్థాయిలో తరిమెల పీహెచ్ సీ వైద్యఅధికారి డాక్టర్ శంకర్ నాయక్ మరియు డాక్టర్లు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ప్రతి గర్భిణి మహిళలకు ప్రతి సోమ,శుక్రవారాలు రెండు రోజులు పరీక్షలు అందుబాటులోకి తీసుకవస్తామని తెలియజేశారు. మండలంలో మాత శిశు సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్ష లు,100 శాతం సాధారణ కాన్పులు,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పూర్తిగా సాధిస్తామని తెలిపారు.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపండి

**- తొలి ప్రాధాన్యత ప్రజలకు తాగునీరు అందించాలి - ఎమ్మెల్యే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి అనూహ్య స్పందన**

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రజలను సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పు కోవద్దని, తక్షణ పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులకు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాల ఆవరణలో బుధవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల దినోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలు ఇచ్చిన సమస్యకు అధికారులు తక్షణ పరిష్కారం చూపాలని పేర్కొ న్నారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఈ ప్రజా గ్రీవెన్స్ లో భూ సమస్యల అధికంగా వస్తున్నాయని, రెవెన్యూ అధికారులు వీటికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి భూతగాదాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీలో అన్ని పనులు పక్కన బెట్టి తాగునీటి కి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో విద్యుత్ అధికారుల తీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే హెచ్చరించారు. నల్లమాడ మండలం చౌటకుంటపల్లి లో రైతు వ్యవసాయ సర్వీసుకు 2 ఏళ్ల క్రితం 75000 లు విద్యుత్ అధికారులు తీసుకొని స్వంతానికి వాడుకొని గట్టిగా నిలదీస్తే ఇప్పుడు డిపాజిట్ చెల్లించి ట్రాన్స్ ఫార్మర్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు సంబం ధించిన తహసిల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, విద్యుత్ హౌసింగ్, ఇరిగేషన్, మెడికల్ ఆఫీసర్లు, పశువైద్యాధికారు లు, హార్టికల్చర్, వ్యవసాయ



అధికారులు, ఎన్ఆర్ఈజీఎస్ ,ఐసిడిఎస్ ,ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మూడు మండలాల కన్వీనర్లు జయచంద్ర గోపాల్ రెడ్డి మైలే శివశంకర్ , మాజీ జెడ్పీటీసీలు పిట్ట ఓబుల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,కూటమి పార్టీల నాయకులు పీట్ల సుధాకర్ ,తుమ్మల మహబూబ్ బాషా, బొడ్డు జయన్న , జాకీర్ , నిజాం ఓబుల్ రెడ్డి , అంజనప్ప , దొన్నికోట కేశవరెడ్డి, రమణ, బోర్ రమణ ,కంచి సురేష్ ,ఘంటా శ్రీనివాస్ ,సుధాకర్ , కృష్ణారెడ్డి ,రాజారెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ,జౌళి బాబా, అరిఫ్, వైదేహి , కుమార్ పాల్గొన్నారు.

### డబురువారి పల్లిలో ఎస్సీ కుటుంబానికి ఎమ్మెల్యే,మాజీ మంత్రి పరామర్శ

డబురువారి పల్లి ఎస్సీ కాలనీకి చెందిన కిష్టమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు . తెలుగుదేశం పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు.

# ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే

తలుపుల, మేజర్ న్యూస్:మండల కేంద్రంలోనితహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ప్రజా సమస్యల వేదిక లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీలను పరిశీలించి వాటి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా సిపిఐ డి హెచ్ పి ఎస్ నాయకులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 17 పంచాయతీలు 135 గ్రాములు పైగా ఉన్న తలుపుల మండల కేంద్రంలో మరుగుదొడ్లు ,లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో జాయింట్ కలెక్టర్ కూడా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ కు మరుగుదొడ్లు లేక మహిళలు ఇబ్బంది పడుతున్నారని ఆయనకు వినపత్రం అందజేయగా తక్షణమే మరుగుదొడ్లు ను ప్రారంభించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. అధికారులు, సిపిఐ, డి



హెచ్ పి ఎస్ నాయకులు అంజన్ బాబు, సిపిఐ మండల కార్యదర్శి జిగిలి ఈశ్వరయ్య, ఎల్వి రమణ, సిద్దయ్య ,హరి, చంద్ర స్థానిక ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు.

### పులమతి పాఠశాలలో క్రీడా వార్షికోత్సవం

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలంలోని పులమతి జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల క్రీడా వార్షికోత్సవం దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పద్మప్రియ, మండల విద్యాశాఖ అధికారి నాగరాజు నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మ ప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువు పైన శ్రద్ధ వహిస్తే ఉన్నత స్థానానికి చేరుకుంటారని, అలాంటి క్రమశిక్షణ మమ్మల్ని ఈ స్థాయి వరకు చేర్చిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బా రావు మాట్లాడుతూ అందరి సహకారంతో ఈ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారి మనోవికాసానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ నరసింహమూర్తి, సర్పంచ్ అశ్వర్థ ప్ప, స్థానికులు ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### డీజీపీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా చాకలి గంగరాజు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : అనంతపురం డిజిపి సంఘం ప్రధాన కార్యాలయం నందు బుధవారం రాష్ట్ర అధ్యక్షు లుగా చాకలి గంగరాజును ఎన్నుకోవడం జరిగింది..రాకెట్ల చందు నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిజిపి సంఘ నిర్మాణం చేస్తూ సమాజంలో జరుగుతున్న అసమానతలను రూపుమాపే విధంగా పోరాటాలు చేయాలన్నారు. మన పోరాటం లో ఎలాంటి పక్షపాతం చూపించకుండా సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడుతూ మహనీయులు చూపించిన టువంటి మార్గంలో నడవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘ నిర్మాణానికి బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షు లుగా సత్య సాయి జిల్లా నుంచి చాకలి నాగరాజు ని ఏకంగా ఎన్నుకొని కమిటీ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూట మి సంఘ నిర్మాణ కులు భారతీయ భీమ్ వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజనేయులు, భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు పామిడి సాకే ఓబులేసు, డీజీపీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలలా పురం పోతల య్య, హిందూపురం నియోజకవర్గ అధ్యక్షులు గుడిబండ వేణుగోపాల్, చిలమత్తూరు మండల అధ్యక్షుడు సోముశేఖర్, చిలమత్తూరు మండలం ఉపాధ్య క్షులు ఉప్పర గిరీష్, కార్యకర్తలు మల్లేష్, హనుమంతు, చిరంజీవి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమల కోసం భూముల పరిశీలన

**– జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్**



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని హెచ్.డి.హళ్లి పంచాయతీ గాయత్రి కాలనీ గ్రామ సమీపాన పరిశ్రమల కొరకు బుధవారం జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్, ఆర్డిఓ ఆనంద్ కుమార్ లు మండల రెవెన్యూ అధికారులతో కలిసి భూములను పరిశీలించారు.ఈ క్రమంలో హెచ్ డి హళ్లి పంచాయతీ గాయత్రి కాలనీ గ్రామం వద్ద సుమారు 2300 ఎకరాల భూమిని గుర్తించినట్లు వారు తెలిపారు. నీళ్లు లేక పంటలు పండించడానికి వీలులేని బంజరు,బీడు భూములను పరిశ్రమల కొరకు ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో హెచ్ డి హళ్లి పంచాయతీలో డీకేటీ భూములు మొత్తం విస్తీర్ణం 2 2 9 5. 72 ఎకరాలు, పట్టా భూములు 6.64 ఎకరాలు, కుంట 26.65 ఎకరాలు, క్వారీ కింద భూములు 34.73 ఎకరాలు, గ్రానైట్ తవ్వకాలు కింద భూములు 27.77 ఎకరాలు, గాయత్రి కాలనీ గ్రామకంఠం కింద 17.32 ఎకరాలు, వడ్రహట్టి గ్రామకంఠం కింద 0.35 ఎకరాలు, మొత్తం హెచ్ డి హళ్లి పంచాయతీ వ్యాప్తంగా 2409.18 ఎకరాలు ఉన్నట్లు తహసీల్దార్ సుబ్బారావు తో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ జిల్లా కలెక్టర్ చేతన్ తో మాట్లాడుతూ గాయత్రి కాలనీ గ్రామానికి 8 కిలోమీటర్ల దూరంలో కర్ణాటకలోని సిరా పట్టణం నేషనల్ హైవే రోడ్ నంబర్ 4,ఉందని, ఇక్కడ నుంచి కర్ణాటకలోని ఇండస్ట్రియల్ ఏరియా వసంత నర్సాపురం కు మండలం నుంచి వందలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులు ఫ్యాక్టరీలకు వెళ తున్నట్లు వారి దృష్టికి తీసుకువచ్చారు. ఇక్కడ పరిశ్రమలను తీసుకువస్తే నిరుద్యోగ సమస్య తీరుతుందని ఇటీవల పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు మడకశిర నియోజకవర్గంలోని గుండు మల గ్రామానికి విచ్చేసినప్పుడు గాయత్రి కాలనీ గ్రామాన్ని ఇండస్ట్రియల్ హబ్ గా మారుస్తామని మాట ఇచ్చారని ఇచ్చిన మాటను నెరవేర్చే క్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు జెడ్పిటిసి ఉమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆర్డీవో ఆనంద్ కుమార్ తహసీల్దార్ సుబ్బారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# బడ్జెట్‌ను ప్రవేశ పెట్టుకోలేని దౌర్భాగ్య స్థితిలో కదిరి మున్సిపాలిటీ

**– అవిశ్వాస తీర్మానం పెట్టాలని 26 మంది కౌన్సిలర్ల సంతకాల ప్రతిని కలెక్టర్‌కు అందజేసిన కౌన్సిలర్లు**

**– మీడియా తో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**





**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మార్చి 31వ తేదీతో ఆర్థిక సంవత్సరం ముగిసిందని, కనీసం బడ్జెట్ సమావేశం పెట్టుకోవడానికి కూడా చైర్ పర్సన్ అనుమతి లేనటువంటి పరిస్థితి ఉందని, ప్రజల అభివృద్ధి, పరిపాలన కై బడ్జెట్ ప్రవేశపెడితే నే కనీసం ఖర్చులకు సైతం నిధులు ఉంటాయని అది కూడా పెట్టుకోలేనటువంటి పరిస్థితుల్లో పరిపాలన కొనసాగిస్తున్న చైర్పర్సన్ దౌర్భాగ్య స్థితి అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ విమర్శించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు కదిరి మున్సిపాలిటీ కి చెందిన 26 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టాలని కలెక్టర్కు కౌన్సిలర్లు సంతకాల ప్రతిని అందజేశారు . అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలల కావస్తోందని, వైసిపి అధికారం లో ఉన్నప్పుడు కదిరి కౌన్సిల్ ఏర్పడిందని కనీసం అప్పట్లో కూడా సరిగా కౌన్సిల్ సమావేశం నిర్వహించ చుకోలేదని, నిధులు కూడా తెచ్చుకోలేదని, కదిరి మున్సిపాలిటీ అభివృద్ధికి దూరంగా నడుస్తుందన్నారు. మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో టీడీపీ, వైసిపి కౌన్సిలర్లు ఏకాభిప్రాయానికి వచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే చైర్పర్సన్ పై అవిశ్వాస తీర్మాన సమావేశం ఉంటుం దని తెలిపారు. మంచి ప్రజారంజక పాలనలో మనం భాగస్వాములు కావాలని, అభివృద్ధి కాముకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో కదిరి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని కౌన్సిలర్లు ఏకాభిప్రాయంకి వచ్చారన్నారు. టిడిపి వైసిపి మెజార్టీ కౌన్సిలర్లు కలెక్టర్కు అవిశ్వాస తీర్మానం పెట్టాలని సంతకాల ప్రతి ని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట రంగారెడ్డి, కిన్నెర కళ్యాణ్ కుమార్ ఉన్నారు.


విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి




# అత్యంత వైభవంగా మురడి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

**– 21 జంటలకు ఉచిత వివాహాలు**

**నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలం లోని మురడి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి ఏటా ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామంలో అంజన్న స్వామికి ప్రత్యేక పూజలతో పాటు రథోత్సవం నిర్వహించారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం 21 జంటలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య ఉచిత వివాహాలు జరిపించారు. గ్రామంలో వేకువ జామున నుండి విశేష భక్తులు హాజరై స్వామి వారికి గండ దీపాలతో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు యువ నాయకుడు కాల్వ భరత్, టీడీపీ నాయకుడు, ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ దేవా దాయ శాఖ నిర్వహణ అధికారి కే. నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అనేక సదుపాయాలు కల్పించారు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి బందో బస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చన్న వీర, తమ్మేపల్లి జయరాం, గోపాల్, పరంధామయ్య పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి పదవీ విరమణ ఘట్టం జీవితంలో ముఖ్యమైనది : ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: పదవీ విరమణ చేయడం జీవితంలో ప్రతి ఉద్యోగికి ముఖ్యమైన ఘట్టమని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు.జిల్లాలో పనిచేస్తున్న, కదిరి అప్ గ్రేడ్ ఎస్ఐ రమణారెడ్డి, హిందూపురం ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ జైపాల్ పదవీ విరమణ చేయడంతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో వీరు అందించిన సేవలను కొనియాడారు. 34 సంవత్సరాల పాటు వీరు పోలీసు శాఖలో అంకితభావంతో పని చేశారని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ఇన్నాళ్లు పోలీసుశాఖలో చక్కటి పనితీరును కనబరిచారని, ఇకనుండి కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, డి.ఎస్.పి శ్రీనివాసులు, ఏవో సుజాత ,సూపరింటెంట్ సరస్వతి, ఎస్బి,సిఐ బాలసుబ్రమణ్యంరెడ్డి, మహేష్, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఎస్ఐలు వీరన్న, వెంకటేశ్వర్లు , ప్రసాద్, ఏఆర్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కాలనీలో రేషన్ పంపిణీని పరిశీలించిన తహశీల్దార్

లేపాక్షి మేజర్ న్యూస్: లేపాక్షి మండలం లో ఇందిరమ్మ కాలనీలో ఎండీయూ–3 వాహనంలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం తహశీల్దార్ సౌజన్య లక్ష్మి పరిశీలించారు. రేషన్ సరఫరాలో సమస్యలు రేషన్ కార్డు లబ్దిదారుల ను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో రేషన్ పంపిణీ చేయాలని, ఖచ్చితమైన తూకాలు వేయాలని సూచించారు.లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కాలనీవాసులు ఇతరులు పాల్గొన్నారు.



# యువతను మంచి మార్గంలో నడిపించడానికి కృషి చేయండి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని వ్యాప్తంగా గంజాయి బ్యాచ్ ను అరికట్టి సోమందేపల్లి యువకుల ప్రాణాలు, ప్రజల భయాందోళన నుండి రక్షించి గంజాయి బ్యాచ్ నివాస ప్రాంతాలను రెడ్ జోన్లుగా ప్రకటించాలని యువతను మంచి మార్గంలో నడిపించడానికి కృషి చేయాలని ప్రజా సంఘాల ( ఏపీ వికేఎస్ కెవిపిఎస్, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆవాజ్, చేనేత, కళ్ళు గీత ) ఆధ్వర్యంలో స్థానిక మండల పోలీస్ అధికారి రమేష్ బాబు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే ధర్మవరం తర్వాత చేనేత వస్త్రాల తయారీకి ప్రసిద్ధి చెందిన ప్రాంతం సోమందేపల్లి గ్రామం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందలాది మంది చేనేత వృత్తిని నమ్ముకొని గ్రామానికి వలస వచ్చి బతుకు జీవనం కొనసాగిస్తున్నారు. ఒకప్పుడు గ్రామంలో శాంతియుత వాతావరణం ఉండేది. ప్రస్తుతం సమయపాలన లేకుండా విస్తృతంగా మద్యం అమ్మకాలు, జూదం, ఆన్ లైన్ మట్కా, మత్తు పదార్థాలకు (గంజాయి ) బానిసైన యువకులకు అడ్డాగా మారి రోజుకొక్క దాడులు, ఘర్షణలు, హత్యలకు నిలయంగా మారుతోందని, నిఘా వ్యవస్థ ప్రత్యేక దృష్టి లేక, అలసత్వంతో నిన్నటి రాత్రి జరిగిన దాడుల వల్ల గ్రామ మొత్తం ఒక్కసారిగా ఉలిక్కిపడి ప్రజలు, యువకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ దాడులు గంజాయి యువకులు చేశారని సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం జరుగుతున్నది. వీటి ఆధారంగా సమగ్ర విచారణ జరిపి గంజాయి యువకులు నివాసం ఉన్న ప్రాంతాలను రెడ్ జోన్ ( ప్రమాదకర ) ప్రాంతాలుగా ప్రకటించి నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, ఆయా ప్రాంతాల్లో ప్రజలను సమన్వయం చేసుకొని గంజాయి వల్ల జరిగే ప్రమాదాలు, అనర్థాలు పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి




గంజాయిని అరికట్టాలని, మద్యం అమ్మకాలు పై సమయపాలన చర్యలకు విజ్ఞప్తి చేస్తున్నాము. అదేవిధంగా గంజాయి యువకుల చేతుల్లో గాయపడిన వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రజా సంఘాలు సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్, చేనేత, భవన నిర్మాణ కార్మిక, ఆవాజ్ సంఘాలు రాతపూర్వకంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు బెస్త కిష్టప్ప, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు, జిల్లా కమిటీ సభ్యులు రంగప్ప, స్థానిక మండల నాయకులు రవి, కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు లక్ష్మీనారాయణ, రామకృష్ణ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, ఆవాజ్ మండల నాయకులు మాబు, షబ్బీర్, చేనేత కార్మిక సంఘం మండల నాయకులు మాజీ వార్డ్ మెంబర్ వెంకటేశులు, కుమ్మర కిష్టప్ప, నేసే నాగరాజు, స్థానికులు ఆనందప్ప, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

చిలమత్తూరు, మేజర్ న్యూస్ :అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవా సంఘం కోలార్ జిల్లా శ్రీనివాస్ పురం నియోజకవర్గం లో రెండు రోజులు వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించి వచ్చే రోజుల్లో కర్ణాటకలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో యువకులకు అండగా నిలుస్తామని కర్ణాటక పవన్ కళ్యాణ్ అభిమానుల రాష్ట్ర అధ్యక్షుడు మురళి గౌడ, అలాగే కోలార్ జిల్లా అధ్యక్షుడు ఎంపీఎస్ మంజునాథ్ తెలిపారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని అచ్చుకట్టు నిర్మాణ చేసిన శ్రీనివాస్ పురం నియోజకవర్గం తాలూకు అధ్యక్షుడు జగదీష్ అండ్ టీం కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుల కు నియోజకవర్గం గన్నెలకు కర్ణాటక పవన్ కళ్యాణ్ అభిమానులు తరఫున అభినందనలు తెలపడం జరిగింది. సంస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మురళి గౌడ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మంజునాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, కోలార్ జిల్లా అధ్యక్షులు మంజునాథ్, చిక్బల్లాపూర్ జిల్లా అధ్యక్షులు



బుజ్జి నాయక్, చింతామణి తాలూకు అధ్యక్షుడు దేవరాజ్, శ్రీనివాస్ పుర తాలూకు అధ్యక్షుడు జగదీష్, టీం శ్రీనివాస్ తాలూకు వీర అభిమాని గాయత్రి ముత్తప్ప, దీప్తి, రఘునాథ్ రెడ్డి, సీనప్ప, శివ, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై దృష్టి పెట్టండి

**-పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది**
**-పరిటాల శ్రీరామ్**

**ధర్మవరం మేనేజర్ న్యూస్:** ప్రజలు మా కంటే ఎక్కువగా స్థానిక నాయకులైన మిమ్మల్ని నమ్మి ఓట్లు వేశారని.. వారి సమస్యలు తీర్చే బాధ్యత కూడా మనపై ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్–కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ తో పాటు హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప పాల్గొన్నారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు కార్యకర్తలు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యల గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 9నెలలు గడిచిందని... ఇక నుంచి మనం క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికంటే అధికారంలో ఉన్నప్పుడే మనపై బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు మీపై నమ్మకంతో ఓట్లు వేశారని... ఏదైనా సమస్య వస్తే పరిష్కరిస్తారనే నమ్మకం వారికి ఉంటుందని... ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనం పని చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. పార్టీలో పదవులు ఇతర పనులు జరగడం లేదన్న ఆవేదన కొంతమందికి ఉందన్నారు. అయితే అధికార పార్టీలో ఉన్నప్పుడు మనకు కొన్ని పరిమితులు ఉంటాయని కార్యకర్తలు వాటిని అర్థం చేసుకోవాలన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని.. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని ఆయన



అభిప్రాయపడ్డారు. ఇకనుంచి ప్రతి ఒక్కరు తమ వార్డు, గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. వారి సమస్యలను సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం చేశారు.

**12మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

ధర్మవరం నియోజకవర్గంలో వివిధ కారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 12మందికి 7లక్షల 68వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందించగా.. వారు శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిగబ్బ మండలంలో ముగ్గరికి, ధర్మవరం పట్టణంలోని 5మందికి, ధర్మవరం మండలంలోని నలుగురికి ఈ సాయం అందింది. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆరోగ్యం విషయంలో ఖర్చులు చూడటం లేదన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద సాయం అడిగిన వెంటనే స్పందిస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తున్న ప్రభుత్వం ఇది అని శ్రీరామ్ అన్నారు.

# కూడేరు సిఐను కలిసిన ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి



**కూడేరు మేజర్ న్యూస్:–** కూడేరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సిఐ రాజుని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం శాఖ వారు కలిసి సి ఐ రాజు కూ వికలాంగు సమస్యలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడు తు. కూడేరు పరిదిలోని కదరకుంట, జల్లిపల్లి, కరుట్లపల్లి గ్రామంలోని వికలాంగులను ఇతరులు పక్కనున్న వాళ్లు చాలా ఇబ్బంది పెట్టడం జరిగింది అని తెలిపారు. మహిళా వికలాంగులని కూడా చూడకుండా వాళ్లపైన దౌర్జన్యాలు చేస్తూ, అవమాన పరుస్తూ, విపరీతంగా వాళ్లను బాధ పెట్టడం జరిగింది అని. దీనిపైన స్టేషన్లో ఎఫ్ఐఆర్ కట్టడం జరిగింది అని తెలిపారు. ఎఫ్ఐఆర్ కట్టిన తర్వాత కూడా ఇప్పటికి కూడా వాళ్ళు ఇంకా ఎక్కువుగా కించపరుస్తూ మాట్లాడడం జరుగుతూనే ఉంది. దీనిపైన సిఐ రాజు గారికి క్షుణ్ణంగా వివరించడం జరిగింది అని తెలిపారు. వెంటనే ఇంకోటి ఎఫ్ఐఆర్ కట్టి రిమాండ్ పంపించే విధంగా సీఐ తో మాట్లాడడం జరిగిందిఅని తెలిపారు. సీఐ రాజు సానుకూలంగా స్పందించి కచ్చితంగా ఈసారి ఎటువంటి ప్రాబ్లం జరిగిన కూడా వాళ్లపైన తీవ్రంగా పరిగనించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, అనంతపురం జిల్లా శాఖ తరుపున జిల్లా అధ్యక్షుడు సాకే ఆంజనేయులు, అనంతపురం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, న్యాయ సలహాదారుడు జెన్నే ఆనంద్, మరియు మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కూడేరు మండల దివ్యాంగ అధ్యక్షులు ముత్యాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న, సుధాకర్, మరియు సురేష్, కుమార్ స్వామి పాల్గొన్నారు

# అంకిత భావంతో పని చేస్తా

**-జగనన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలు**
**-వైఎస్సార్సీపీ ఎన్ఆర్ఐ వింగ్ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి**

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో స్వయంగా కలసి వైఎస్సార్సీపీ ఎన్.ఆర్.ఐ వింగ్ కో-ఆర్డినేటర్ పదవిని ఇవ్వడం పట్ల ఆలూరు సాంబ శివారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఎన్.ఆర్.ఐ వింగ్ కో- ఆర్డినేటర్ మాట్లాడుతూవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభమైన తొలి రోజు నుండి, జగనన్న నాయకత్వంపై నమ్మకం పెట్టుకుని, నిరంతరంగా పార్టీ కార్యాచరణలో పాల్గొంటూ, అంకితభావంతో పనిచేశానన్నారు. తన రాజకీయ జీవితం మొత్తాన్ని అధినేత జగనన్న ప్రజా సంక్షేమ దిశలో సాగించిన పోరాటానికి అంకితం చేశానన్నారు. ఈ బాధ్యత నాకు పెద్ద గౌరవంగా, అలాగే కొత్త బాధ్యతగా భావిస్తున్నాను. ఇప్పుడు ఎన్.ఆర్.ఐ వింగ్ బాధ్యతను తీసుకున్న తరువాత, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైఎస్సార్సీపీ అభిమానులను ఒకే తాటి పైకి తీసుకురావడానికి అదే నిబద్ధతతో కష్టపడి పని చేస్తానని తెలిపారు.



# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నేడు సమావేశం

**-ఆలయ ఈవో వెంకటేశులు,**
**అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మే నెలలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల వేడుకల యొక్క ఏర్పాట్లపై ఈ నెల 3వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఆలయంలో సమావేశాన్ని నిర్వహి స్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అడహాక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించుటకే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమా వేశానికి ఉభయ దాతలు, సేవా కార్యకర్తలు, భక్తాదులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆసక్తి గల పుర ప్రముఖులు పాల్గొని తమ విలువైన సలహాలు సూచనలు తెలియజేయవలసినదిగా వారు తెలిపారు. బ్రహ్మోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లకు తగిన సన్నాహాలు కూడా ఏర్పాటు చేయుటకు ఈ సమావేశం ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు.

# హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు, రూ.10 వేల జరిమానా

## - అనంతపురం నాల్గవ ఏడిజె కోర్టు తీర్పు వెలువరింపు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నాల్గవ రోడ్డుకు చెందిన వి.రామాంజినమ్మ మిస్సింగ్ అయ్యిందని ఆమె భర్త వి.రవి ఫిర్యాదు మేరకు 28.02.2014 తేదీన స్థానిక త్రీటౌన్ పోలీసు స్టేషన్లో ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. తదుపరి దర్యాప్తులో భాగంగా ఉమెన్ కేసును హత్య కేసుగా నమోదు చేసి నిందితుడైన డి.సిద్ధయ్యను అప్పటి సి.ఐ దేవానంద్ అరెస్టు చేశారు. డి.సిద్ధయ్య మాయమాటలు చెప్పి వి.రామాంజినమ్మతో అక్రమ సంబంధం మొదలు పెట్టాడు. ఈమెకు ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ వారిని వదిలేసి సిద్ధయ్యతో కలసి సహజీవనం చేయసాగింది. ఈమె వద్దనున్న బంగారు, నగదు వాడుకుని సిద్ధయ్య తనకు అవసరమైన ఆటో కొనుగోలు చేయడమే కాకుండా అప్పులు తీర్చుకున్నాడు. సిద్ధయ్య వ్యవహారంతో విసుగు చెందిన రామాంజినమ్మ కొన్నాళ్లకు తనను తన ఇంటికి పంపాలని వేడుకుంది. ఆమెను ఆమె ఇంటికి పంపితే వాడుకున్న డబ్బు, బంగారు ఎక్కడ ఇవ్వాల్సి వస్తుందోనని ఆమెను కడతేర్చే కుట్రపన్నాడు. తన ఆటోలో ఆమెను చంద్రబాబు నాయుడు కొట్టాల నుంచి ఇంద్రజిత్ కాలనీ వెనకాల ముళ్ళ పొదలలోకి తీసికెళ్లి శారీరకంగా కోర్కె తీర్చుకుని ఆమె జడతో గొంతు బిగించి ఆతర్వాత తలపై బండరాయితో మోది కడతేర్చాడు. అప్పటి సిఐ దేవానంద ఉమెన్ మిస్సింగ్ కేసును 302 ,201 కేస్ నమోదు చేసి తదుపరి సాక్షులను విచారించి, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.ఈ కేసు లో అనంతపురం నాల్గవ ఏ డీ జే కోర్టు గౌరవ జడ్జి శోభారాణి మేడం సాక్షులను విచారించి నేరం రుజువైనందున ముద్దాయికు లిజీవిత ఖైదులి జైలు శిక్ష, .10000/- జరిమానా విధించారు.ఈ కేసు ను గౌరవ సుజన ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు కోర్టు మానిటరింగ్ సిస్టం సీ ఐ వెంకటేష్ నాయక్ పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు మరియు కోర్టు కానిస్టేబుళ్లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి, నిందితులకు శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. అప్పటి దర్యాప్తు సి.ఐ దేవానంద్ ఇతర అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లింల నిరసన ర్యాలీ

## - డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం




రాయదుర్గం, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్ సభలో, గురువారం రాజ్యసభలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ రాయదుర్గం ముస్లిం లు బుధవారం శాంతియుతంగా నిరసన ర్యాలీ చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి జామియా చౌక్ మస్జిదు నుండి బళ్లారి రోడ్డు, వినాయక సర్కిల్, పాత బస్టాండ్, లక్ష్మీ బజారు మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం లకు ఆమోదయోగ్యం కాదని తెలిపారు. వక్స్ సవరణ బిల్లును కేంద్రప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబుకు వారు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముతవలీలు, ఖాజీలతో పాటు ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారం చేసిన కొణిదెల నాగేంద్రబాబుకు శుభాకాంక్షలు..

### - కెఎస్ వెంకటేష్ గుప్తా



మడకశిర మేజర్ న్యూస్:కూటమి ప్రభుత్వమైన బిజెపి జనసేన టిడిపిల తరపున ప్రభుత్వ పరిపాలనలో ప్రజాసేవ చేసేందుకు గాను ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన కొణిదెల నాగేంద్రబాబుకు, ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు బిజెపి పురందేశ్వరికి మడకశిర నియోజకవర్గ చిరంజీవి పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం అధ్యక్షులు కె,ఎస్, వెంకటేష్ గుప్తా శుభాకాంక్షలు తెలిపారు.

## మృతి చెందిన దివ్యాంగురాలికి అంతిమ సంస్కారాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : స్థానిక మరటి కాలనీ కి చెందినా దివ్యాంగురాలు తిరుమలప్ప గారి లక్ష్మి దేవి (43 సం.) వైరల్ ఫీవర్ వలన ప్లేట్లేట్స్ కౌంట్ తగ్గి చివరి నిమిషం లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా ఎమర్జెన్సీ వార్డ్ లో చికిత్స పొందుతూ మృతి చెందినది. ఆమె భర్త తిమ్మా రెడ్డి కూడా దివ్యాంగుడే సహాయం కోసం వారి సమీప బంధువు శ్రీనివాస రెడ్డి కోరగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి వారి స్వగృహానికి మృతదేహాన్ని తరలించి అనంతరం అక్కడి నుండి గుత్తి రోడ్డు లోని హరిశ్చంద్ర ఘాట్ కు తీసుకొని వెళ్లి అంతిమ సంస్కారాలను సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించమని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం , మంగళ వారం కావడంతో బంధువులు ఎవ్వరు అంతిమ సంస్కారాలు నిర్వహించుటకు ముందుకు రాకపోవడంతో సాయి ట్రస్ట్ ఆధ్వర్యం లో అంతిమ సంస్కారాలు నిర్వహించమని ఇప్పటి వరకు దాదాపు 1658 మందికి అంతిమ సంస్కారాలు నిర్వహించమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ నాయక్,మహేష్, కోటేశ్వర రావు, శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై వైయస్ జగన్మోహన్ రెడ్డి తన వైఖరి స్పష్టం చేయాలి..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ పై వైయస్ జగన్మోహన్ రెడ్డి తన వైఖరి స్పష్టం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ న్యాయమైనదని, ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకి ఉందని తీర్పు వెలువడిన నేపథ్యంలో దేశంలోని అన్ని వర్గాలు అన్ని పార్టీలు యావత్ ప్రపంచం ముక్తకంఠంతో స్వాగతించినది. కానీ వైఎస్ఆర్సిపి అధినేత ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం పెదవి విప్పలేదు. అలాగే నేడు ఎస్సీ వర్గీకరణ కోసం పరితపిస్తూ ముందుకు పోతున్న కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పై విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ పట్ల వైఎస్ఆర్ సిపి పార్టీ వైఖరిని ఆ పార్టీ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో మికు మి పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి మాదిగలు సిద్ధంగా ఉన్నారని, కొంతమంది దళారులను పోగుచేసుకునీ మాదిగ జాతిని విచ్ఛిన్నం చేయాలని చూస్తే మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మీకు దళితుల పైన ప్రేమ ఉంటే ఇప్పటికైనా వర్గీకరణ పై



జగన్మోహన్ రెడ్డి తన వైఖరి స్పష్టంగా మీడియా ముందుకు వచ్చి తెలియజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం ఎస్ పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ, ఎంఎస్పి అనంతపురం జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు పలక ఆంజనే యులు మాదిగ, ఎంఎస్ పి జాతీయ నాయకులు కె.బి. మధు మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు సి.నరసింహులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్నప్ప మాదిగ, యువసేన జిల్లా అధ్యక్షులు శీను మాదిగ, సింగనమల నియోజకవర్గ ఇన్చార్జ్ ఓబులేష్ మాదిగ పెద్దపప్పూరు వాసు, భూపతి మాదిగ పామిడి లాలప్ప పాల్గొన్నారు.

# 8న జిల్లా కేంద్రంలో హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు

## - కరపత్రాల విడుదలలో సీపీఐ నాయకులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా ప్రకటించి, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకపోవడంతో ఉద్యానవన రైతులు నష్టపోతున్నారని, అన్నదాతలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలిచి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీన జిల్లా కేంద్రంలో హార్టికల్చర్ పై నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు నాగార్జున ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నరసింహులు, కార్యదర్శి తిప్పేస్వామి, సీపీఐ మండల కార్యదర్శిదురుగన్న తదితరులు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు పట్టణంలో బుధవారం కరపత్రాలు విడుదల చేశారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం పరిటాల శ్రీరామ్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : చికిత్స కోసం వేలాది రూపాయల వ్యయం చేసి ఆర్థిక ఇబ్బందులకు గురి అయిన పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని సానేవారిపల్లికి చెందిన రమణమ్మ కుటుంబానికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 42, 250 రూపాయలను, నాగేంద్రమ్మ కుటుంబానికి మంజూరైన 72,304 రూపాయల చెక్కులను బాధిత కుటుంబాలకు పరిటాల శ్రీరామ్ బుధవారం తన స్వగృహంలో అందజేశారు. ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, చంద్ర, నారాయణస్వామి పాల్గొన్నారు.



# నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని చౌడేపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు డీలర్ నిమ్మల ఆంజనేయులు భార్య రత్నమ్మ గుండెపోటుకు గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు గ్రామానికి చేరుకొని మృతురాలి భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. పార్టీ పరంగా కుటుంబాన్ని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల కన్వీనర్ జయచంద్ర, స్థానిక సర్పంచ్ నాగేంద్ర, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు ఉన్నారు.

# వేర్వేరు గ్రామాల్లో ఇద్దరు ఆత్మహత్య

పరిగి మేజర్ న్యూస్:శ్రీసత్యసాయి జిల్లా పరిగిమండలంలోని రెండు గ్రామాల్లో ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మండలంలోని కోనాపురం గ్రామనికి చెందిన బాబు (26) తాపీ పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు రెండు సంవత్సరాల నుంచి మద్యానికి బానిసై ఊరిలోనే ఉంటూ తల్లి పింఛన్ డబ్బులు మద్యం సేవించడానికి ఇవ్వకపోవడంతో మధ్యాహ్నం ఉరివేసుకొని మృతి చెందాడు. మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన మేకల చౌడమ్మ (74) ఉదయం ఆరు గంటల సమయంలో స్మశానానికి చేరుకొని జీవితం మీద విరక్తి చెంది ఉరివేసుకొని మృతి చెందింది. గతంలో కూడా రెండు మూడుసార్లు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించింది అని స్థానికులు తెలియజేసారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.



# చలో కదిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**– ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్.**



మడకశిర, మేజర్ న్యూస్: నేడు కదిరి పట్టణంలో నిర్వహించే శాంతియుత నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షుడు వసీం బేగ్ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురువారం కదిరి పట్టణంలో ని మున్సిపల్ కార్యాలయం ఎదుట ముస్లిం ఐక్యవేధిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వక్ఫుసవరణబిల్లు కు వ్యతిరేకం గా నిర్వహించే శాంతియుత నిరసన కార్యక్రమానికి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే ముస్లిం సోదరులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితంగా గమ్యం చేరండి : ఎస్ఐ విజయ్ కుమార్



శింగనమల,మేజర్ న్యూస్ :హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితంగా గమ్యం చేరాలని శింగనమల ఎస్ఐ విజయ్ కుమార్విజ్ఞప్తి చేశారు.శింగనమల క్రాస్ లో పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో వాహన తనీఖీలు చేపట్టారు. హెల్మెట్ ధరించకుండా టూవీలర్స్ పై వెళ్తున్న వారికి జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, శింగనమల సీఐ కౌలుట్లయ్య సూచనల మేరకు మండలంలో వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయాలు కావడం వలనే మృతిచెందుతున్నారని,వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని,ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఎఎస్ఐ చితంబరయ్య,సిబ్బంది సాయి పాల్గొన్నారు.

# దొంగల్ని పట్టుకున్న పోలీసులు



పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని బలరెడ్డిపల్లి గ్రామంలోని నరసింహస్వామీ దేవస్థానంలో శాసనకోట గ్రామానికి చెందిన ముగ్గురు హుండిని పగలగొట్టి 13000రూపాయలు తీసుకొని వెళ్ళిపోయారు. విషయం తెలుసుకున్న పరిగి ఎస్ఐ రంగడు యాదవ్ గ్రామస్తులతో చర్చించి దేవస్థానంలో ఉన్న సీసీ టీవీ ఫొటోస్ ఆధారంగా నిందితులను చాకచక్యంగా పట్టుకొన్నారు. గ్రామస్తులు శాసనకోట చెందినవారిగా గుర్తించారు . వారి దగ్గర నుంచి 13000రికవరీ చేసి కేసునమోదు చేశామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అనుమానాస్పద వ్యక్తులు, సంఘవిద్రోహ శక్తులు గ్రామాల లో దేవస్థానం చుట్టుపక్కల సంచరిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండడం అవసరం. కెమెరాలు నేరస్థులపై గట్టి నియంత్రణ సాధించడానికి ముఖ్యమైన సాధనం అని చెప్పారు. ఏమైనా అనుమానిత వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# సబ్సిడీ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ కార్పొరేషన్ ద్వారా త్వరలోనే ఎస్సీ నిరుద్యోగ యువతకు 2025బి 26 ఆర్థిక సంవత్సరానికి సబ్సిడీ రుణాలు ప్రభుత్వం విడుదల చేయనున్న నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధికకు సత్య సాయి జిల్లా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నరసింహమూర్తి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరేళ్లుగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి సబ్సిడీ రుణాలు ఇవ్వకపోవడంతో ఎస్సీ ప్రజలు ఆర్థికంగా వెనుక పడ్డారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎట్టకేలకు ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయడానికి స్వాగతిస్తున్నామని, అయితే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రాజకీయ ఒత్తిళ్లు, సిఫార్సులు లేకుండా సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని డిడిను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రెండవ విడత భూ సేకరణను ప్రభుత్వం పునఃపరిశీలించుకోవాలి

**– ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, కలెక్టర్ చేతన్ కు వినతి పత్రం అందజేసిన రైతులు.**



**మడకశిర మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా పరిశ్రమల స్థాపనకై సేకరిస్తున్న భూముల సేకరణ ఆపాలని గౌడనహల్లి పంచాయతీ పరిధిలో ఉన్న జమానిపల్లి, తు రకవాండ్లపల్లి గ్రామాల రైతులు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, కలెక్టర్ చేతన్ కు వినతి పత్రం ద్వారా విన్నవించారు. మండల పరిధిలోని ఆర్ అనంతపురం గ్రామం వద్ద రెండవ విడత పరిశ్రమల ఏర్పాటుకు భూ పరిశీలనకు వచ్చిన ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, కలెక్టర్ చేతన్ ను ఇరు గ్రామాల రైతులు మర్యాదపూర్వకంగా కలిసి పరిశ్రమల కోసం భూములను సేకరిస్తున్న విషయాన్ని పునః పరిశీలించి, పేద రైతులను ఆదుకోవాలని రైతులు వినతి పత్రం ద్వారా సూచించారు. గతం లోనే పరిశ్రమ ల కోసం భూములు ఇచ్చి నష్టపోయామని, ప్రస్తుతం ఉన్న అరకొర భూమి మాత్రమే రైతులకు మిగిలి ఉందని, ఆ ఉన్న భూమిని ప్రభుత్వం సేకరిస్తే రైతులు గ్రామాలను ఖాళీ చేసి వలస వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు వినతి పత్రం ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామారాజు, సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్, పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తురకవాండ్లపల్లి, జమ్మానిపల్లి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల ఖాతాలో ఉన్న పట్టా భూములకు త్వరలో పరిష్కారం : కలెక్టర్

**– ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయండి – కర్ణాటక కు ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు**



**అగళి మేజర్ న్యూస్:** పది ఏళ్ల నుంచి పట్టా భూములకు మరియు రిజిస్ట్రేషన్ చేసుకుని పాసు పుస్తకాలు తీసుకోని వందలాదిమంది రైతులకు చెందిన మిగులు భూమిని రెవిన్యూ అధికారులు రెండు లక్షల ఖాతాలో చూపినవాటికి నెల రోజుల లోపు పరిష్కారం చూపుతామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్, ఆర్డీవో ఆనంద్ కుమార్ లు ఆకస్మికంగా విచ్చేసి తహ సిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి మండలంలోని ప్రధాన భూ సమస్యలను తహసిల్దార్ సుబ్బారావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పాత్రికేయులు,ప్రజా ప్రతినిధులతో కాసేపు ముచ్చటించారు. ఈ క్రమంలో జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ 10 ఏళ్ల నుంచి సుమారు 1500 మంది రైతులకు వన్ బి,అడంగల్ రాకపోవడంతో ప్రభుత్వం అందించే ఇన్పుట్ సబ్సిడీ, రైతు భరోసా, బ్యాంకులలో పంట రుణాలు రెన్యువల్ చేసుకోలేక తీవ్రంగా నష్టపోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. పట్టా భూములు,రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములకు ఎలాంటి రికార్డులు లేవని రెవెన్యూ అధికారులు మిగులు భూముల కింద రెండు లక్షల ఖాతాలో చూపడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇందుకు స్పందిస్తూ జిల్లా కలెక్టర్ నెల రోజుల లోపు ఆ భూములకు పరిష్కారం చూపుతామన్నారు. అదేవిధంగా అసైన్మెంట్ భూములకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నంబరు ఓటిపి లు రావడం లేదని, కొందరు రైతులకు ఫోన్ సౌకర్యం ఉండదని, రెండుసార్లు తంబ్ వేయాలని, ఒకసారి ఓటిపి చెప్పాలని, ఒక్కోసారి మూడుసార్లు ఓటిపి చెప్పాల్సి ఉంటుందని దీంతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కొందరు టిడిపి నాయకులు కలెక్టర్ తో మాట్లాడుతూ మండలంలోని సువర్ణముఖి వంక నుంచి కర్ణాటకకు ఇసుకను అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. ఇందుకు స్పందిస్తూ జిల్లా కలెక్టర్ తహసిల్దార్ సుబ్బారావు కు కర్ణాటకకు ఇసుకను తరలిస్తున్న వారిపై గట్టి నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,ఆర్డిఓ ఆనంద్ కుమార్, తహసిల్దార్ సుబ్బారావు,ఆర్ఐ చంద్రశేఖర రావు, జెడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షుడు కేఎన్ రమేష్, వీఆర్వోలు మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల రహదారులకు మహర్దశ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రాకపోకలకు సరియైన కాలిబాట, రహదారి సౌకర్యం లేని మారుమూల గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం హర్షనీయమని పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మార్మ్యాలకొండ గుట్టల నడుమ గల దేవర గుడిపల్లి, కోటిరెడ్డిపల్లి, పాందుర్తి కొట్టాల, ఒడ్డు కింద తండా, మద్దన్నగారి పల్లి, పైపేడు, పెద్దన్నగారి పల్లి గ్రామాల లో కనీస రహదారి సౌకర్యం లేక రాకపోకలకు ప్రజలు పడుతున్న ఇబ్బందు లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, తక్షణమే స్పందించిన కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం పెనుకొండ పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి, ధర్మవరం డివిజనల్ ఇంజనీర్ శ్రీరాములు తమ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీల నిర్వహించి ప్రజల నుండి వివరాలు సేకరించారు. రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడు తున్న గ్రామాలకు తక్షణమే నూతన రహదారులు, రహదారుల మరమ్మత్తులు చేపట్టడానికి తగు సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం రోడ్ల మరమ్మత్తులు, నూతన రహదారుల నిర్మాణానికి కావలసిన ఎస్టిమేట్స్ రూపొందించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని వారు తెలిపారు. దశాబ్దాలుగా సరియైన రహదారి లేక కొండ గుట్టల నడుమ జీవనం సాగిస్తున్న పలు గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే తగు చర్యలు చేపట్టిన కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం నాయకులు చిన్నగాని నరసింహ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాపయ్య, శ్రీనివాసులు, వెంకటకృష్ణ, రామాంజనేయులు యాదవ్, రాజేష్ యాదవ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తిక్కయ్య స్వామిని దర్శించుకున్న ఆకుల బాబు

నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలంలో ప్రసిద్ధి చెందిన శ్రీ అవధూత తిక్కయ్య స్వామి ఉట్ల పరుషలో భాగంగా తిక్కయ్య స్వామి వారిని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయకుమార్ బాబు దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆకుల బాబు మాట్లాడుతూ తిక్కయ్య స్వామి ఉట్లపరుషలో పాల్గొనడం సంతోషకరమని తెలియజేశారు.అనంతరం భక్తాదులకు ప్రసాదం పంపిణీ చేసినట్లు తెలియజేశారు.



## పంచాయతీ పరిధిలో వారపు సంత, బస్టాండ్ వేలం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని పంచాయతీ వారపు సంత మరియు బస్టాండ్ సంబంధించిన వేలం నిర్వహిస్తున్నట్లు బుక్కపట్నం మేజర్ పంచాయతీ సర్పంచ్ కత్తే నాగలక్ష్మి రాజు ప్రకటనలో తెలియజేశారు వారు మాట్లాడుతూ గురువారం ఉదయం 10 పంచాయతీ ఆవరణంలో సంత మరియు బస్టాండ్ వేలం విస్తరణ అధికారి అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ అధికారులు తెలియజేశారు పంచాయతీ పరిధిలో ఎవరైనా వేలం పాడి దక్కించుకోవచ్చని తెలియజేశారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితంగా గమ్యం చేరండి

### – హెల్మెట్ ధరించని వారికి జిల్లాలో పోలీసుల కౌన్సెలింగ్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితంగా గమ్యం చేరాలని జిల్లా వ్యాప్తంగా పోలీసులు విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ ధరించకుండా టూవీలర్స్ పై వెళ్తున్న వారికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పోలీసులు మాట్లాడుతూ... హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని... వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని గుర్తెరిగి కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందన్నారు. దీంతో పాటు ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని... ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## జిల్లాలో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పదవీ విరమణ చేసిన పోలీసుల సేవలను గుర్తు చేసుకుంటూ మూడు నుండీ నాలుగు దశాబ్దాలకు పైగా పని చేయడంపై జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రశంసించారు. జిల్లాలో ఇద్దరు ఎస్సైలతో కలిపి ముగ్గురు పోలీసు అధికారుల పదవీ విరమణ... స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పోలీసుశాఖలో ఎలాంటి పనిష్మెంట్లు లేకుండా పని చేయడం గొప్ప విషయమని ఎస్పీ వెల్లదించారు. పదవీ విరమణ పొందాక వచ్చే పెన్షన్, తదితర ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఇన్నాళ్లు పోలీసుశాఖ, ప్రజలు, పిల్లల కోసం పని చేశారు. ఇకనుండీ మీకోసం జీవించాలని ... ఆరోగ్యం కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని ఎస్పీ ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బంది వివరాలు...ఎస్సైలు భాస్కర్ (పిసిఆర్), మహమ్మద్ వలీ (అనంతపురం రూరల్ ) గుంతకల్లు రూరల్ హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర (వీఆర్ఎస్ ) ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ మధు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా సుప్రియ పుట్టిన రోజు వేడుకలు



పరిగి మండలం కోడిగేనహళ్ళిలో ఎమ్మార్పీఎస్ ఉద్యమనాయకులు మద్దిలేటి మాదిగ కూతురు సుప్రియా జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమనీకి ఉద్యమ నాయకులు బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ పాల్గొన్నారు మద్దిలేటి మాదిగ నివాసంలో అందరూ కలిసి పుష్పగుచ్ఛాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్వహించిన వేడుకల్లో బర్త్డే కేక్ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.సుప్రియా ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి హరి ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రామంజి జై భీమ్ పార్టీ ఊట్కూరు నాగరాజు సతీష్ చంద్ర అనిల్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

### – ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై మండిపడిన ముస్లింలు – ముస్లింల హక్కులను కాలరాస్తున్నారంటూ తీవ్ర ఆందోళన
### – నగరంలోని సప్తగిరి సర్కిల్ లో మానవహారం – పెద్ద మసీదు నుంచి పెద్ద ఎత్తున ముస్లింల ర్యాలీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్కో బోర్డు సవరణ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని నగరంలోని ముస్లిం మైనార్టీలు ప్రజా సంఘాల నేతలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం సాయంత్రం నగరంలోని ఈద్గా మసీదు నుంచి లలిత కళా పరిషత్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు భారీ ఎత్తున ముస్లిం మైనార్టీలు నిరసన ర్యాలీని నిర్వహించారు. అనంతరం నగరంలోని సప్తగిరి సర్కిల్లో మానవహారం నిర్వహించి ముస్లింల వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం ముస్లింలకు తీవ్ర ఇబ్బందికరంగా మారుతుందని దీనివల్ల వారు తీవ్రంగా నష్టపోతారంటూ వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కూటమి ఎన్డీఏ ప్రభుత్వం పై వారు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి మద్దతునిస్తున్న తెలుగుదేశం జనసేన పార్టీల ను వారు తప్పు పట్టారు. వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముస్లింలను అణగదొచ్చేందుకే ఇలాంటి వ్యవహారానికి తెర లేపారు అంటూ వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సప్తగిరి సర్కిల్ లో రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ బిల్లు కి వ్యతిరేకంగా నిరసన తెలపటం జరిగింది. నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, సీ జాఫర్, దాదా గాంధీ, నదీమ్, కాగజ్ ఘర్ రిజ్వాన్, ఏ కే ఎస్ ఫయాజ్ లు మాట్లాడుతూ కేంద్ర మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు. వక్ఫ్ సవరణ బిల్లు 2024 ను ప్రవేశపెట్టడం జరిగింది .. పార్లమెంట్ పూర్తి గా తప్పు దోవ పట్టించారు .. భారత రాజ్యాంగంలోని అధికరణ 25 ప్రకారం ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా నమ్మిన మతాన్ని స్వీకరించి. ఆచరించే హక్కు ఉంది . ఆర్టికల్ 26 ప్రకారం ధార్మిక కార్య కలాపాల కోసం మత శాఖలను స్థాపించుకుని నిర్వహించుకునే హక్కు ఉంది . 1923, 1945 పూర్తి స్థాయి వక్ఫ్ చట్టం ప్రవేశ పెట్టారు .1995 ,2010 , 2013 లో సవరణ చేసారు . వక్ఫ్ ఆస్తులకు వివాదం వస్తే , హై కోర్టు న్యాయ మూర్తి నియమించిన ట్రిబ్యునల్ ఉంది . ఇప్పుడు ఈ బిల్లులో కలెక్టర్లకు అధికారం ఇచ్చారు .దేశ వ్యాప్తంగా ఎనిమిది లక్షల 72 వేల కోట్ల ఆస్తులున్నాయి.. ఈ ఆస్తులను క్రమబద్ధీకరణ చేసుకుని కుట్ర దాగి ఉంది .వక్ఫ్ అంటే ధర్మ సొత్తు , శరియత్ పరిభాష లో ఒకరి ఆస్తి హక్కులు వొదులుకుని దైవానికి దఖలు పరచటానికి వక్ఫ్ అంటారు .. వారసులకు కూడా హక్కు ఉండదు ..ప్రవక్త ముహమ్మద్ కాలం నుండి ఆచరణా లో ఉంది .. ముస్లిమేతరులు వక్ఫ్ చేయటానికి అర్హులు కారు అన్నపుడు , వక్ఫ్ బోర్డు లో ముస్లిమేతరులు %ఎవశీ%, లు గా అర్హులు ఎలా అవుతారు ..ఇది ముమ్మాటికి రాజ్యాంగ విరుద్ధం . ఈ బిల్లును ఉపసంహరించు కోవాలి .. ఈ కార్యక్రమంలో ఖాజా హుస్సేన్ , బాషా , అల్లి పీరా, ఐఎంఎం బాషా, సిపిఎం వలి, రామి రెడ్డి, టిప్పు సుల్తాన్ జాకీర్ , ముక్తియార్ , పాల్యం నారాయణ స్వామి, ఏఐటీ యూసీ రాజేష్ గౌడ్, రాజు, జమాతే ఇస్లాం హింద్ , జిలాన్ గరీబ్ దర్ద్ ట్రస్ట్, షమ్మ, వివిధ ప్రజా సంఘాల నాయకులు , ముస్లిం పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లాలో పారదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీలు

### – కౌన్సెలింగ్ నిర్వహించి 89 మంది కానిస్టేబుళ్లను బదిలీలు చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ పారదర్శకత, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే స్థాన చలనం చేశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో 89 మంది కానిస్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తీ చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్ కు పిలిచారు. ముందుగా... ఒకే చోట ఐదేళ్లు పూర్తీ చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేశారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూయించారు. గతంలో పని చేసిన పోలీసు స్టేషన్ల వివరాలు కల్గిని ప్రతిని కూడా అందజేశారు. బదిలీల ప్రక్రియకు కొలమానమైన నిబంధనలు సిబ్బందికి ఎస్పీ స్పష్టంగా వివరించారు. అనంతరం... సీనియార్టీ ప్రకారం నిబంధనలు అనుసరించి సిబ్బంది కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. ఇందులో నిబంధనలు పక్కాగా అమలు చేశారు. పట్టణాలలో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు... రూరల్ ఏరియాలలో పని చేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల పోలీసు స్టేషన్లకు బదిలీ చేశారు. అదే నియోజకవర్గం కాకుండా ఇతర నియోజకవర్గాల్లోని పోలీసు స్టేషన్లకు అవకాశం కల్పించారు. ఇలా...89 మంది కానిస్టేబుళ్లకు బదిలీ చేస్తూ అక్కడికక్కడే బదిలీ ఉత్తర్వు/ డి.ఒ ప్రతిని సిబ్బంది చేతికి అందజేయడం విశేషం. నేటివిటీ, సర్వీసు పర్టికులర్స్ నందు సందేహాలున్న వారికి అక్కడికక్కడే సంబంధిత డి.పి.ఒ సిబ్బంది చే నివృత్తి చేసి కౌన్సెలింగ్ జరిపారు. ఈ బదిలీల కౌన్సెలింగ్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి , జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ రవిరాం నాయఖ్, సిబ్బంది, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, డి.ఓ క్లర్క్ నందకు మార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసుల నాయుడు, గాండ్ల హరినాథ్ లు పాల్గొన్నారు. కానిస్టేబుళ్లకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించ డంపై జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ ఆధ్వర్యంలో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.





# ఎమ్మెల్సీగా బిటి నాయుడు ఎంపికపై కాలవ హర్షం

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : బిటి నాయుడును రెండోసారి ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం పట్ల బోయ, వాల్మీకి సామాజిక వర్గం తరపున ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ముఖ్యమంత్రికి బోయ, వాల్మీకులపై ఉన్న ప్రత్యేక అభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం బిటి నాయుడు ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కాలవ హర్షం ప్రకటించారు. ఆరు దశాబ్దాలకు పైగా ప్రతిపాదన దశలో ఉన్న బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలనే ప్రక్రియను వేగవం తం చేయటానికి బీటి నాయుడు తనవంతు కృషి చేస్తారనే ఆశాభావం వ్యక్తపరిచారు.



# పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని.. ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్

### మొదటి డ్యూటీ నుంచి డిపో గేటు ముందు నిరసన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ప్రతినిధులు నారాయణస్వామి, సి ఓబులేసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం అసోసియేషన్ పిలుపు మేరకు యూనియన్ ప్రతినిధులు స్థానిక ఆర్టీసీ డిపో గేటు ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలలో మొదటి డ్యూటీ నుంచి నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి రెండు రోజుల నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 1/2019 సర్కులర్ అమలు చేయాలని, అక్రమ సస్పెన్షన్లు, రిమూ వాల్స్ ఆపాలని డిమాండ్ చేశారు. గత నాలుగేళ్ల కాలంగా ఆగిపోయిన పదోన్నతులు వెంటనే ఇవ్వాలని, గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు వెంటనే పరిష్కరించాలని నినదించారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో అనుసరించి పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలన్నారు. నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని, ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా, సంస్థ ద్వారా కొనాలని డిమాండ్ చేశారు. 114 జీవోలో పొందుపరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్సులు 150 నుంచి 400 వరకు చెల్లింపులు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థపరంగా వేతనాలు చెల్లించాలన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ లో ఉన్న విధంగానే క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తీవ్రమైన అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడి కేటాయించాలి, డిప్టేషన్ ను కొనసాగించాలి, ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈఓఎల్ లో మంజూరు చేయాలని కోరారు. పారదర్శకమైన ట్రాన్సుర్ పాలసీ అమలు చేయాలని, ఆఫీసు సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, రిటైర్ ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణాలను అనుమతించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రెండో వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్‌ను సత్కరించిన వైకాపా శ్రేణులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఇటీవల మండల ప్రజా పరిషత్ రెండో వైస్ ఎంపీపీగా ఎన్నికైన ఈడిగ ప్రసాద్ ను వైకాపా శ్రేణులు ఘనంగా సత్కరించారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీపీ చాంబర్ లో వైకాపా శ్రేణులు కామర్తి ఎర్రి స్వామి, జి షేక్షావలి వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్ ను శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. వైకాపా సీనియర్ నాయకునిగా ఈడిగ ప్రసాద్ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసినట్లు గుర్తు చేశారు. మండల ప్రాదేశిక సభ్యునిగా తన పరిధిలో రోడ్లు, మురికి కాలువలు ఏర్పాటు, పారిశుద్ధంపై ప్రత్యేక చొరవ తీసుకొని స్థానికంగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. తన సేవలను గుర్తించి రెండో వైస్ ఎంపీపీ గా అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండల ప్రాదేశిక సభ్యులకు ఈ సందర్భంగా స్థానిక వైకాపా నాయకులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు నెరమెట్ల చంద్ర, ఎం పెన్నయ్య పాల్గొన్నారు.

# సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు ధర్నా



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు ప్రయాణికుల సౌకర్యార్థం ధర్నా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహించిన జరిగింది. ఈ ధర్నాలో ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి మహేష్, రూరల్ కార్యదర్శి రాము రాయల్ హాజరై మాట్లాడుతూ గతంలో దాతలు గుంటకల్ బస్టాండ్కు మూడున్నర ఎకరాలు, గుత్తి బస్టాండ్, డిపోకు ఐదు ఎకరాలు, పామిడి బస్టాండ్కు రెండు ఎకరాలు, పేద ప్రజల ప్రయాణ సౌకర్యార్థం దాతలు విరాళాలుగా ఇచ్చారు. నేడు అందుకు భిన్నంగా ఆర్టిసి డిఎం ఇష్టానుసారంగా మూడు బస్టాండ్లలో స్థలాలు అద్దెకివ్వడం జరిగింది. అందుకు ప్రయాణికుల సౌకర్యానికి లేక ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి దుస్థితి తీసుకురావడానికి కారణం ఆర్టీసీ డిఎం అని, అందులో గుంతకల్లు డిపోలో 45 బస్సులు హెయిర్ బస్సులు 12 గుత్తి డిపో బస్సులు 26 సర్వీసులో ఉన్నాయి. గతంలో గుత్తి, గుంతకల్లు డిపో బస్సులు ఎక్కువగా ఉండేవి మరి నేడు రాజకీయ నాయకులు, అధికారులు కలసి కుదించడం జరిగింది. బస్టాండ్లలో ప్రయాణికులకు సౌకర్యంగా కుర్చీలు, ఫ్యాన్లు, బాత్రూంలో సరిగ్గా లేవు వాటిని వెంటనే మరమ్మతి చేయించాలని సిపిఐ పార్టీ గా కోరుచున్నాం. దీంతో పాటు బాత్రూంలు కూడా శుభ్రపరిచి వాడుకలో వచ్చే విధంగా చూడాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుంది. గుంతకల్లు నుండి గుత్తి లో ఉండే ఇంజనీరింగ్ కళాశాల గేట్స్ కాలేజ్ పోవడానికి వందలాది మంది విద్యార్థులు వెళుతున్నారు. గుత్తి నుండి గేట్స్ కాలేజీకి పది రూపాయలు టికెట్లు వసూలు చేయడం చాలా బాధాకరం. దీన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. ఒక సంవత్సరానికి ఆదాయం 150 కోట్లు సంపాదిస్తుంది. అలాగే టైర్లు తయారు చేసే ఫ్యాక్టరీని ఆర్టీసీ సమస్త వారే పెడితే నష్టాల్లో నుండి లాభాల్లోకి చేరుకుంటుందని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు, పుల్లయ్య, ఆటో యూనియన్ నాయకులు శివ, ఏఐటీయూసీ మండల కోశాధికారి చిదాంబరం రైతు సంఘం నాయకులు ఉమర్ భాష, మరియు సిపిఐ శాఖ కార్యదర్శులు నందు వెంకట నాయక్, నూర్ మహమ్మద్, జి కొట్టాల ఆటో సూరి, రమేష్, మధు బాబు, చెన్నకేశవులు, దౌలా మరియు మిల్లు హమాలీలు ఏఐవైఎఫ్ నాయకులు బాబి, తదితరులు పాల్గొన్నారు.

# మెట్టు విశ్వనాథరెడ్డి జన్మదిన వేడుకలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గంలోని వైసిపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి జన్మదిన వేడుకలను మేకల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కనేకల్ మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి మెట్టు విశ్వనాథరెడ్డికి పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు విశ్వనాథ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మెట్టు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన మీ అందరికీ నేను ఎంతో రుణపడి ఉన్నానని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనేకల్ వైసీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మారంపల్లి నాగరాజు, రచ్చుమర్రి హల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా 36 ప్యాకేజ్ కింద

# రైతులకు నష్టపరిహారం




### బెలుగుప్పను కరువు మండలంగా ప్రకటించినందుకు మంత్రి కేశవ్ కు కృతజ్ఞతలు తెలిపిన టిడిపి జిల్లా కార్యదర్శి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప టిడిపి పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున విలేకరుల సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వంలో పయ్యావుల కేశవ్ 36 ప్యాకేజీ కింద 355 కోట్లు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి అన్ని చెరువులకు, మండలంలోని రైతులకు సాగునీరు అందించాలని పనులు ప్రారంభించే సమయంలో 2019 వైఎస్ఆర్ ప్రభుత్వం రావడంతో పనులు నిలబడ్డాయని కానీ వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదు సంవత్సరాలు భూములు కోల్పోయిన రైతులకు డబ్బులు ఇవ్వకుండా ఒక గంప మట్టిని కూడా తీయకుండా రైతులకు దగా చేయడం జరిగిందని ఐదు సంవత్సరాలు కాలయాపన చేయడం జరిగిందన్నారు. 2024 కూటమి ప్రభుత్వం వచ్చినా తర్వాత ఆర్థిక మంత్రి కేశవ్ కావడంతో రైతులకు చెప్పిన విధంగా 36 ఏ ప్యాకేజీ కింద 45 కోట్ల రూపాయలను మంజూరు చేసి ఉగాది పండుగ రోజున రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగింది. హంద్రీ నీవా కాలువకు భూములు కోల్పోయిన రైతులు మరిచిపోయిన డబ్బులు అకౌంట్లో పడటంతో రైతులకు ఏ డబ్బులుమా అకౌంట్లో పడినాయని బ్యాంకు వారిని విచారించగా కూటమి ప్రభుత్వం కాలువకు భూములు కోల్పోయినందుకు డబ్బులు జమ చేయడం జరిగిందని తెలియడంతో రైతులు సంతోషంతో ఆర్థిక మంత్రి కేశవ్ కు కృతజ్ఞతలు తెలిపారన్నారు. అంతేకాక బెలుగుప్పను కరువు మండలంగా ప్రకటించినందుకు ముందుగా ఆర్థిక మంత్రి కేశవ్ కు ధన్యవాదాలు తెలిపారు. గత సంవత్సరంలో పంటలు పూర్తిగా నష్టపోయిన వైయస్సార్ ప్రభుత్వం జిల్లాలోఅన్ని మండలాలను కరువు మండలాలకు ప్రకటించిన బెలుగుప్ప మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే లేదన్నారు. టిడిపి వారునిరసనలు ధర్నాలు చేసిన కరువు మండలంగా ప్రకటించలేకపోయారన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో అనంతపురం జిల్లాలో ఆరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని అందులో బెలుగుప్పను కరువు మండలముగా ప్రకటించడం మంత్రి కేశవ్ చొరవతోనే అని తెలిపారు.

# వాహనాలు తనిఖీ చేసిన రూరల్ పోలీసులు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి మండల పరిధిలో పలుచోట్ల రూరల్ పోలీసులు బుధవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సీఐ శివగంగాధర్ రెడ్డి సూచించారు. ఆటో డ్రైవర్లు ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని తెలిపారు. అలాగే వాహనదారులు నిబంధనలు పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వ అరాచకాలు ఎదుర్కొనేందుకు సిద్ధం

**- 8న కురుబ లింగమయ్య కుటుంబానికి వైయస్ జగన్ పరామర్శ - పది నెలల కూటమి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు**

**- చంద్రబాబు పీ- 4 కాన్సెప్ట్ అంతా ఓ బూటకం.. నాటకం - ప్రజలను ఊహాలోకంలోకి తీసుకెళ్తున్న చంద్రబాబు**

**- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూటి ప్రశ్న**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** అధికార పార్టీ అరాచకాలను ఎదుర్కొనేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో మెజార్టీ లేదని తెలిసినా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలు చేశారని మండిపడ్డారు. అయినా 51 స్థానాలకు గాను 39 స్థానాల్లో వైసీపీ విజయం సాధించిందని చెప్పారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో తమ పార్టీ గుర్తు మీద గెలిచిన ప్రతినిధులే ఉన్నారని తెలిపారు. మరో ఏడాదిలో ఎన్నికలు ఉన్నాయని, ఇలాంటి తరుణంలోనూ అధికార పార్టీ నేతలు దౌర్జన్యం చేయడం ఏంటని ప్రశ్నించారు. "అంత ఉబలాటంగా ఉంటే.. చట్ట పరిధిలో అవకాశం ఉంటే స్థానిక సంస్థలను రద్దు చేయండి అని ఎన్నికలకు వెళ్దాం. అంతేగానీ ఇలా దొడ్డిదారిలో తీసుకోవడం ఏంటి? రామగిరిలో మాకు మెజార్టీ లేదని, ఎంపీపీ అభ్యర్థి కూడా లేరని పరిటాల సునీతే స్వయంగా చెప్పారు. కానీ రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ విషయంలో జరిగిన దౌర్జన్యాలు ఏంటి? 15, 20 ఏళ్ల క్రితం ఉన్న పరిస్థితులను మళ్లీ తీసుకురావాలని అనుకుంటున్నారా? ప్రశ్నించారు. పాపిరెడ్డిపల్లిలో కురుబ లింగమయ్య కుటుంబానికి మా పార్టీ అండగా ఉంటుందని,ఈనెల 8వ తేదీన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. ఆ కుటుంబానికే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ అండగా ఉంటారు" అని స్పష్టం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న దౌర్జన్యాలు, అరాచకాలకు సీఎం చంద్రబాబు బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతోందని, కేవలం ప్రచార ఆర్భాటానికే చంద్రబాబు పరిమితం అవుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు జగన్ అందించిన సంక్షేమం కంటే రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రచారం చేశారన్నారు. ఈ 10 నెలల్లో ఒక్క పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఉగాది రోజున పీ%-%4 అంటూ నినాదం తీసుకొచ్చారని, ధనవంతులు పేదలను దత్తత తీసుకోవడం కొత్తేమీ కాదన్నారు. చంద్రబాబు చెబుతున్న పీ%-%4 కాన్సెప్ట్ అంతా ఓ బూటకం.. నాటకం అని మండిపడ్డారు.రాష్ట్రంలో పేదరికం లేకుండా చేస్తానని చంద్రబాబు ప్రగల్భాలు పలుకుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. జగన్ ఐదేళ్లలో నొక్కిన బటన్లన్నీ తాను పింఛన్ల కోసం నొక్కిన బటన్‌తో సమానం అని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అనంత తెలిపారు. ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ బటన్ నొక్కితే నేరుగా రూ.2.72 లక్షల కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్లాయన్నారు. ఎక్కడా దళారులు, మధ్యవర్తులు, అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగించారని తెలిపారు.

భవిష్యత్‌లో చంద్రబాబు అందించే పథకాలను ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. రీసర్వే పేరుతో దివ్యాంగుల పింఛన్లలోనూ కోతలు పెడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మందికి పైగా కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 17 లక్షల నుంచి 20 లక్షల మంది ఉన్నారని, వాళ్లకు పింఛన్లు ఎప్పుడు ఇస్తారు? అని అన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు తొలి ఏడాది ఈ పథకాన్ని అమలు చేయలేదని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది మేలో తల్లికి వందనం అందిస్తామని చెప్పడం వెనుక లబ్ధిదారుల్లో కోత పెట్టే ఆలోచన ఉందని అనుమానం వ్యక్తం చేశారు. రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి తొలి ఏడాది ఎగనామం పెట్టారన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు. ఒక వైపు కరువు, మరోవైపు అరకొర పండిన పంటలకు గిట్టుబాటు ధర అందడం లేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెరుగుతున్నా రైతులు పండించిన పంటకు మాత్రమే ధర రావడం లేదన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాకు హెచ్ఎల్సీ, హెచ్ఎన్ఎస్ఎస్ (హంద్రీనీవా) ద్వారా సుమారు 55 టీఎంసీలు వస్తే కేవలం 55 వేల ఎకరాలకు అందించినట్లు సాక్షాత్తూ కలెక్టర్ ప్రకటించారంటే ఇంతకంటే దురదృష్టకరం ఇంకొకటి ఉంటుందా? అని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. "జిల్లాకు 30.9 టీఎంసీల హెచ్ఎల్సీ ద్వారా వచ్చాయి. 24 టీఎంసీలు హంద్రీనీవా ద్వారా వచ్చాయి. ఒక టీఎంసీ 9 వేల ఎకరాలకు రావాలి. అంటే దాదాపు 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉంటే కేవలం 55 వేల ఎకరాలకు మాత్రమే ఇచ్చారని స్వయంగా కలెక్టరే ప్రకటించారు. పోనీ పీఏబీఆర్‌లో 5 టీఎంసీలు కు గానూ ప్రస్తుతం కేవలం 2.7 టీఎంసీ ఉన్నాయి. ఇక పెనకచెర్లలో 0.5 టీఎంసీలు కూడా లేవు. 55 టీఎంసీలు వస్తే 55 వేల ఎకరాలకే ఇచ్చారంటే మిగతా నీళ్లు ఎక్కడకు వెళ్లాయి? సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై లేదా? అడగాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై లేదా?" అని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతుంటే ప్రజాప్రతినిధులు మాత్రం సంపాదనలో మునిగి పోయారని మండిపడ్డారు. ఇందుకేనా ప్రజలు మీకు తిరుగులేని మెజార్టీ ఇచ్చింది? అని ప్రశ్నించారు.

# కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో నిరసన విజయవంతం..

**- మండుటెండను సైతం లెక్కచేయని ఉపాధ్యాయులు.. - సమస్యలపై నిరసన గళం.. జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన నిరసన కార్యక్రమం విజయవంతమైంది. మండుటెండను సైతం ఉపాధ్యాయులు లెక్కచేయకుండా కదిలి వచ్చారు. కలెక్టరేట్ ఎదుట బైఠాయించి, నిరసన గళం వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, ఫ్యాప్టో కమిటీ సభ్యులు, మద్దతు తెలిపిన వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ... 12 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించి 11వ పిఆర్సి డి.ఎ, సరెండర్ లీవ్ బకాయిలు,సి.పి.ఎస్ ఉద్యోగుల బకాయిలు దాదాపు 30 వేల కోట్లు ఉన్నాయని






ఇప్పటికి ప్రభుత్వం రెండు విడతలుగా కేవలం 7300 కోట్లు బకాయిలు మాత్రమే చెల్లించిందని ఇంకా దాదాపు 23 వేల కోట్ల బకాయిల చెల్లింపు పై ప్రభుత్వ కార్యాచరణ ప్రకటించాలన్నారు. 11వ పిఆర్సి కమిషన్ కాలపరిమితి గడువు ముగిసి 21 నెలలు అయినదని కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అయినా కూడా 12 వ వేతన సవరణ కమిటీ మీద నూతన ప్రభుత్వము ఎలాంటి దృష్టి సారించక పోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని..ఉద్యోగ ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతిని అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. నూతన ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్సి కమిషన్ ను ఏర్పాటు చేసి కనీసం 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని పట్టుబట్టారు. 2024 నుండి ఇప్పటివరకు మూడు కొత్త డీఏలు పెండింగ్ ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని, స్థానిక సంస్థలలో పనిచేస్తూ కోవిడ్ సమయంలో మరణించిన ఉద్యోగ ఉపాధ్యాయుల వారసులకు కారుణ్య నియామకాలను కలెక్టర్ ఫూల్ నుండి చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మెమో 57 ప్రకారము 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు, పోలీసులకు, ఇతర ఉద్యోగులు దాదాపు పదివేల మందికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ 72,73,74 ప్రకారము ఉపాధ్యాయులకు ఎంఈఓ లు,డిప్యూటీ డి ఓ లు, డైట్ లెక్చరర్స్ గా ప్రమోషన్లను వెంటనే అమలు చేపట్టాలన్నారు.ఎంటిఎస్ ఉపాధ్యాయులకు 12 నెలల పూర్తి జీతము ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఆర్ట్ క్రాఫ్ట్ పిటి మొదలగు పార్ట్ టైం ఉపాధ్యాయులను.. పట్టి వలె ఫుల్ టైం ఉపాధ్యాయులుగా పరిగణించాలని, ప్రభుత్వ




పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం తో పాటు సమాంతరంగా తెలుగు మీడియంను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం,కో చైర్మన్లు ఓబులేషు,లింగమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరర్లు గోవిందరాజులు, రమణారెడ్డి, వెంకటేష్, సెక్రటరీ రత్నం, ట్రెజరర్ రెహ్మాన్, ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సిరాజుద్దీన్, రామాంజనేయులు, లింగమయ్య,గోపాల్ రెడ్డి, మల్లికార్జున, ఫ్యాప్టో సభ్య సంఘాల రాష్ట్ర నాయకులు సుబ్బయ్య,సూర్యుడు,పాతిరెడ్డి,కులశేఖర్ రెడ్డి,నరసింహులు.... మద్దతు తెలిపిన పీడీ అసోసియేషన్ అమరావతి సంఘాల నాయకులు అక్కులప్ప, పిఎస్ హెచ్ఎం గోవింద్ రెడ్డి, తదితర సభ్య సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# బాధ్యతతో విధులు నిర్వహించండి : కలెక్టర్

**- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ - ఎంఎం వార్డులో రోగులకు అందించే భోజనాన్ని రుచి చూసిన కలెక్టర్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వివిధ జిల్లాల నుంచి వచ్చే రోగులకు బాధ్యతతో వీధిలో నిర్వహించడం బాధ్యతగా భావించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు వార్డులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్యంపై వివిధ మీడియాలలో కథనాలు ప్రచురిస్తుంటే వైద్య యంత్రాంగం ఏమి చేస్తున్నారంటూ వారిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పద్ధతిని పూర్తిగా మార్చుకోవాలని వారిని హెచ్చరించారు. ఇస్తానుసారంగా విధులు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోనని వారిపై మండిపడ్డారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అడ్మినిస్ట్రేటర్ను నియమించిందని ఆయన అడిగిన ప్రతి అంశానికి సంబంధించి సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్యులను సూచించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి అవసరమైన ప్రతి చిన్న అంశాన్ని తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రికి కావాల్సిన సామాగ్రి సిబ్బంది ఇతర అంశాలను రెండు రోజులలో పూర్తి సమాచారాన్ని తనకు అందించాలన్నారు. దీంతో వాటిని వెంబడే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అంతర్భాగం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వేరు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వేరు అనే భ్రమలో ఉన్న వైద్యులు ఆ భ్రమను పూర్తిగా విస్మరించాలని హెచ్చరించారు. కూటమిగా ఏర్పడి రోగులకు మెరుగైన వైద్య సేవలను అందిస్తే బాగుంటుందని తెలిపారు. ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. ఆసుపత్రి అభివృద్ధికి తగిన తోడ్పాటు అందించాల్సిన బాధ్యత మీదేనని తెలిపారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరు కకుండా జరుగుతున్న వివిధ అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నామని ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రతి అంశం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి లోబడి ఉంటుందని వైద్యులు ఉన్నతాధికారులు సూచించిన సూచనలను తప్పక పాటించాలన్నారు.

### వార్డుల తనిఖీ

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలోని కాన్పుల వార్డు, మెడిసిన్ వార్డు, జనరల్ సర్జరీ విభాగానికి సంబంధించి ఆయా వార్డులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రధానంగా వారి వివరాలు పూర్తి సమాచారం సంబంధిత రికార్డులో ఉండాలని తెలిపారు. రికార్డులను సరిగా మెయింటైన్ చేయకపోతే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. వారి వివరాలు నమోదు చేయకుండా ఏమి చేస్తున్నారంటూ వారిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో డైట్ సరైన సమయంలంంంంలో అందిస్తున్నారా లేదా అని రోగులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందిస్తున్నారా అంటూ రోగులతో ప్రశ్నించారు. వారి సమాధానం తో జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

### ఆసుపత్రిలో భోజనం చేసిన కలెక్టర్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఎం ఎం వార్డ్ పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న భోజనాన్ని ఆయన స్వయంగా రుచి చూశారు. సంబంధిత ఉన్నతాధికారులు మీరు కూడా ఇక్కడే భోజనం చేస్తున్నారా అంటూ ప్రశ్నించగా వారు కనీసం అవునని కానీ లేదని కానీ చెప్పలేని ప్రశ్నార్థకపు వ్యవహారంతో ఆయన అవక్కయ్యారు. తప్పనిసరిగా ఇక్కడే భోజనం చేయాలని వారిని ఆదేశించారు. తప్పనిసరిగా డైట్ ను ఫాలో కావాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు రోగులకు నాణ్యత కలిగిన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, వైద్యులు ఆత్మారాం, డాక్టర్ శ్రీనివాస శౌరి, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ రాస్తారోకో

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు 2024 ను ప్రవేశపెట్టిన వాటిని వ్యతిరేకిస్తూ అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్ద యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సి. జాఫర్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం రాస్తారోకో చేపట్టారు. నాలుగు కూడలి వద్ద చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి ముస్లిం మైనారిటీలు స్వచ్ఛందంగా మద్దతు పలికారు. ఈ సందర్భంగా కన్వీనర్ జాఫర్ మాట్లాడుతూ బిజేపి మతోన్మాదులు పార్లమెంట్ ను తప్పు దోవ పట్టించారని భారత రాజ్యాంగంలోని అధికరణ 25 ప్రకారం ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా నమ్మిన మతాన్ని . ఆచరించే హక్కు ఉందని ఆర్టికల్ 26 ప్రకారం ధార్మిక కార్య కలాపాల కోసం మత శాఖలను స్థాపించుకుని నిర్వహించుకునే హక్కు ఉందన్నారు. 1923, 1945 పూర్తి స్థాయి వక్ఫ్ చట్టం ప్రవేశ పెట్టారుని జాఫర్ తెలిపారు. 1995 ,2010 , 2013 లో సవరణ చేసారని, వక్ఫ్ ఆస్తులకు వివాదం వస్తే , హై కోర్టు న్యాయ మూర్తి నియమించిన ట్రిబ్యునల్ కు ఉందన్నారు. ఇప్పుడు ఈ బిల్లులో కలెక్టర్లకు అధికారం ఇచ్చారు .దేశ వ్యాప్తంగా ఎనిమిది లక్షల 72 వేల కోట్ల ఆస్తులున్నాయని ఈ ఆస్తులను క్రమబద్ధీకరణ చేసుకుని కుట్ర దాగి ఉందని జాఫర్ ఆవేదన వ్యక్తం చేశారు.వక్ఫ్ అంటే ధర్మ సొత్తు , శరియత్ పరిభాష లో ఒకరి ఆస్తి హక్కులు వొదులుకుని దైవానికి దఖలు పరచటానికి వక్ఫ్ అంటారు .. వారసులకు కూడా హక్కు ఉండదని..ప్రవక్త ముహమ్మద్ కాలం నుండి ఆచరణా లో ఉందిని .. ముస్లిమేతరులు వక్ఫ్ చేయటానికి అర్హులు కారు అన్నపుడు , వక్ఫ్ బోర్డు లో ముస్లిమేతరులు సిఉఒ లు గా అర్హులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ బిల్లును ఉపసంహరించు కోవాలని జాఫర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమయ్య, బి.రమణ,ఎస్. రాజేష్ గూడ్, ఇన్సాఫ్ జిల్లా కన్వీనర్ బంగారు బాషా, నగర సహాయ కార్యదర్శి అల్లిపీరా, నగర కార్యవర్గ సభ్యులు వీకే కృష్ణ,ఎం.శ్రీనివాసులు, ఇన్సాఫ్ నగర కార్యదర్శి ఖాజా, ఏఐటీయూసీ జి.దుర్గ, రాజు,నాగేంద్ర, అనంతపురం అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు దాదా గాంధీ, నగర మేయర్ వశము, వైసీపీ నాయకులు నధీమ్, ఫయాజ్, సిపిఎం నాయకులు రామిరెడ్డి, వరి తదితరులు పాల్గొన్నారు.

